## క్రీడాకారులు తమ ప్రతిభతో జాతీయస్థాయికి ఎదగాలి

- క్రీడాకారులను ప్రోత్సహిస్తే సత్ఫలితాలు.
- జాతీయ స్థాయికి ఎదిగి జిల్లాకు వన్నె తేవాలి.
- క్రీడాకారులకు సౌకర్యాలు కల్పించేందుకు ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక కృషి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా







సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...






శనివారం 21, డిసెంబర్ 2024 8 పేజీలు




# అంతా మా ఇష్టమంటే కుదరదు...!!

- సరి చేసుకుంటారా...
- సరి చేయమంటారా...?
- మాతాశిశు ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
- సిబ్బంది పనితీరుపై తీవ్ర ఆగ్రహం


2లో




కొత్తగూడెం కలెక్టరేట్ సూర్య (మేజర్ న్యూస్)- ఒక్క ప్రభుత్వ ఉద్యోగం కోసం లక్షల్లో నిరుద్యోగులు పోటీ పడుతున్నారని అలాంటిది ప్రభుత్వ ఉద్యోగాలు రాగానే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. రామవరంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసర ప్రాంతాలను వార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి రోగులు వారి తరపున ఆసుపత్రిలో ఉన్న బంధువులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొందరు రోగులు ఆసుపత్రిలో జరుగుతున్న తతంగం గురించి కలెక్టర్ కు వివరించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉండాల్సిన మందులను బయటకు వెళ్లి కొనుక్కోండని రాస్తున్నారని వాపోయారు. రోగులకు పరీక్షలు చేసిన అనంతరం వాటికి సంబంధించిన నమూనాలను టీహబ్ కు పంపించి అక్కడి నుంచి వచ్చిన రిపోర్టును రోగులకు అందించాల్సి ఉండగా అది కూడా చేయడం లేదని తెలిపారు.



## అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా భాధ్యతలు స్వీకరించిన చంద్రకళ

ఖమ్మం, సూర్య బ్యూరో : పోలీస్ కమిషనర్ కార్యాలయం ఏవో (అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్) గా బి.చంద్రకళ శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వరంగల్ కమిషనరేట్ సెక్షన్ సూపరిండెంట్ గా భాధ్యతలు నిర్వహిస్తూ...ఏవో గా పదోన్నతిపై ఖమ్మం పోలీస్ కమిషనరెట్ కు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో భాధ్యతలు చేపట్టారు. ఆనంతరం అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా& ఆర్డర్ ప్రసాద్ రావు ని మర్యాద పూర్వకంగా కలిశారు.


2లో


## తల్లి బిడ్డలకు ప్రాణం పోసిన

# భద్రాచలం వైద్యులు







భద్రాచలం,సూర్య(మేజర్ న్యూస్)- ప్రసవ వేదనలో భద్రాచలం ఆసుపత్రికి ప్రసవం కోసం వచ్చి మూర్ఛకి లోనై, అపస్మారక స్థితిలో కొన ఊపిరితో బిడ్డకు జన్మనిచ్చి సుమారు వారం పాటు వెంటిలేటర్ పై ఉన్న తల్లికి, అపస్మారక స్థితిలో పుట్టిన బిడ్డకి ఊపిరి అందించిన భద్రాచలం వైద్యులు, వైద్య సిబ్బందికి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అభినందనలు తెలిపారు. తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం వైద్య సిబ్బంది చూపించిన శ్రద్ధ పట్ల హర్షం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే.... చర్ల మండలం రాళ్లపురం గ్రామానికి చెందిన 39 ఏళ్ల కుంజం ముయ్యమ్మ ఈనెల 11 వ తేదీన ప్రసవం కోసం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. ఆమెకి తరచుగా తొమ్మిది మార్లు మూర్ఛ రాగా, అధిక రక్తపోటుతో అపస్వారక స్థితికి చేరుకుంది.


2లో


# ఎత్తిన జెండా దించ కుండా...

## కరుడుగట్టిన కాంగ్రెస్ వాది "పాలకుర్తి"





ఖమ్మం టౌన్, సూర్య న్యూస్ : ఉరకలేసే యువ రక్తం... కొంచెం దుందుడుకు తనం.. అయినా మొక్కవోని ధైర్యంతో నాడు పట్టిన కాంగ్రెస్ జెండా మూడు దశాబ్దాలు అయిన జెండా దించకుండా ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన డివిజన్ వాసులను నమ్ముకొని రాజకీయం చేస్తూ అభివృద్ధి ద్యేయంగా ముందుకు సాగుతున్న ఖమ్మం నగరంలోని 21వ డివిజన్ కు చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు తెలియని వారు ఉండరు.

### ఆ రోజు ఏం జరిగిందంటే:

సుమారు 1987 సంవత్సరంలో.. ఖమ్మం పట్టణం రాజకీయాల్లో కమ్యూనిస్టులకు కాంగ్రెస్ వర్గీయులకు హెూరాహెూరీగా కథనరంగం సాగుతోంది. నాగేశ్వరావు అన్న కాంగ్రెస్ నాయకులు శేషు (21) ప్రత్యర్థుల చేతిలో రాజకీయ హత్యకు గురయ్యాడు. అన్న మరణంతో నాగేశ్వరరావు కాంగ్రెస్ లో కీలకంగా మారాడు. ప్రస్తుతం 21వ డివిజన్ (గతంలో 20 డివిజన్ ) కేంద్రంగా 30 ఏళ్ల నుంచి కాంగ్రెస్ లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. 2000 నుంచి 2005 మున్సిపల్ కౌన్సిలర్ గా గెలిచి ప్రజా ప్రతినిధిగా అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. దివంగత మాజీ మున్సిపల్ చైర్మన్ రాపర్తి రంగారావు, మాజీ ఎమ్మెల్యే యూని సుల్తాన్, ప్రస్తుత మంత్రి, ఖమ్మం ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరావు సహకారంతో తన వంతుగా స్థానిక వార్డు సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపారు. రేషన్ కార్డులు, పింఛన్లు, 150 మంది కి ఇళ్ల పట్టాలి ఇచ్చేందుకు చొరవ చూపారు. ఎంతో కష్టమైన పార్టీ బంధం ఏరియా లో 400 మందికి పొజిషన్ సర్టిఫికెట్ లు ఇప్పించిన ఘనత కూడా పాలకుర్తి కి దక్కింది. నాగేశ్వరరావు ఎన్నికల్లో పోటీ చేసి మొదట సారే విజయం సాధించారు. ఆయన వచ్చిన తర్వాత స్థానిక వార్డులో సైడ్ డ్రైన్స్, రోడ్లు , విద్యుత్ పనులు తదితర అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. స్లమ్ ఏరియాను అభివృద్ధి పరిచారు. ఆయన భార్య మంగ (2006), కుమార్తె అనిత (2014) కాంగ్రెస్ తరపున పోటీలో దింపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మొక్కవోని ధైర్యంతో కాంగ్రెస్ జెండా పట్టుకుని నాగేశ్వర రావు తిరిగారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న మంత్రివర్యులు, నేడు కాంగ్రెస్ మంత్రి అయిన తుమ్మల నాగేశ్వర రావు తో పాలకుర్తికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. తన వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు తుమ్మలను సైతం కలిసి అభివృద్ధి సాధకుడిగా నిలిచారు. సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన చురుగ్గా పాల్గొంటున్నారు.



# అంతా మా ఇష్టమంటే కుదరదు...!!

మొదటి పేజీ తరువాయి

రోగికి సంబంధించిన, గర్భిణీల, చిన్నారులకు సంబంధించిన ఆరోగ్య సమస్యలపై బయట నమూనాలు(టెస్టులు) చేయించుకుని వాటికి సంబంధించిన రిపోర్టులను తీసుకొని వస్తేనే వైద్య పరీక్షలు చేస్తామని పేర్కొంటున్నారని... ఇది ఎక్కడి న్యాయం అంటూ వాపోయారు. మాతా శిశు కేంద్రంలో జలుబు, తలనొప్పి, జ్వరం లాంటి వాటికి కూడా మందులు లేవని, ఇదేంటని అడిగితే సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని రోగులు పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఎక్స్ రే విభాగంలో ఉండాల్సిన ఎక్స్ రే మిషన్ కూడా పనిచేయడం లేదని తెలిపారు. ఫిర్యాదులకు సంబంధించిన ఫోన్ నెంబర్లు అస్సలు పని చేయడం లేదని, మరొక టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. రోగులు, వారి తరపు బంధువుల సమస్యలను విన్న కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో ప్రతి ఒక్కరి పని చేసే విధానంలో మార్పు రావాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఒకవేళ ఎవరైనా తమ విధానాలను మార్చుకోకపోతే వారు ఎంతటి వారైనా సహించేది లేదని సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. పనిచేసే చోట నిర్లక్ష్య ధోరణి నీ తాను అస్సలు సహించనని తెలిపారు. మాతా శిశు ఆసుపత్రి ఒక దేవాలయం లాంటిదని ఇక్కడ మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం అయినట్లు తన దృష్టికి వస్తే పై స్థాయి అధికారుల నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు పూర్తి ప్రక్షాళన చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇంతలో తేరుకున్న ఆసుపత్రి సూపర్డెంట్ రాధ మోహన్ సిబ్బందితో మాట్లాడుతూ సెంట్రల్ డ్రగ్ స్టోర్ లో మందులు అందుబాటులో ఉన్నాయని, వాటిని ఎందుకు తెప్పించుకోలేదని ప్రశ్నించారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పర్యవేక్షించేందుకే సూపరిండెంట్ గా మిమ్మల్ని నియమించారని రాధా మోహన్ ను ఉద్దేశించి కలెక్టర్ అన్నారు. మీరు ఇక్కడ ఉంటున్నారా...? హైదరాబాదులో ఉంటున్నారా...? అని ప్రశ్నించారు. పని చేయడం ఇబ్బందిగా ఉంటే వెంటనే మరొక అధికారిని నియమిస్తామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట డిఎంహెచ్ఓ భాస్కర్ నాయక్, డిసిహెచ్ఎస్ రవిబాబు తదితరులు ఉన్నారు.

# తల్లి బిడ్డలకు ప్రాణం పోసిన భద్రాచలం వైద్యులు

మొదటి పేజీ తరువాయి

ఈ పరిస్థితుల్లో మందులకు కూడా మూర్ఛ తగ్గకపోవటంతో తల్లిని సంరక్షించుటలో భాగంగా వైద్యులు ఆపరేషన్ చేసి బిడ్డను డెలివరీ చేశారు. పుట్టిన బిడ్డ కూడా విగత జీవిగా పుట్టగా, భద్రాచలం వైద్యులు శ్రమించి ఆ బిడ్డకు ప్రాణం పోశారు. అపస్మారక స్థితిలో ఉన్న తల్లిని సైతం వెంటిలేటర్ పై ఉంచి వారం పాటు చికిత్స అందించారు. ఈనెల 19వ తేదీన ఐసీయూ నుండి తల్లి బిడ్డలను క్షేమంగా డిస్చార్జ్ చేశారు. ఈ క్రమంలో ఎంతో శ్రమించి తల్లిని బిడ్డని కాపాడి ఊపిరి పోసిన ప్రసూతి వైద్యులైన డాక్టర్ ప్రమీల, డాక్టర్ సాత్విక, మత్తువైద్యులైన డాక్టర్ నిఖిత, పిల్లల వైద్యులైన డాక్టర్ మౌనిక, డాక్టర్ విజయ రావులను,ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రామకృష్ణ లను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ,డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఏజెన్సీ ప్రాంతంలో మరింత మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని జిల్లా కలెక్టర్ వైద్యులను సూచించారు.ఆసుపత్రుల రోగుల చికిత్స దృష్ట్యా ఎటువంటి అవసరాలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సత్వరమే సమీక్షించి ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# బ్యాడ్మింటన్ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన సీతారాములు, సింగరేణి జిఎం శ్రీనివాస్







**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) :** యువత క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. పాల్వంచ కెటీపిఎస్ టీఆర్సి క్లబ్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న సీఎం కప్ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న నాగా సీతారాములు, సింగరేణి జిఎం కొండ శ్రీనివాస్, డివైఎస్ఓ పరంధామ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇంటూరి రవికుమార్ లతో కలిసి అండర్-15 బాలురు, బాలికలు, అండర్-19 బాలురు, బాలికల విభాగాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. మానసిక, శారీరక ఆరోగ్యం కోసం తరచుగా క్రీడల్లో పాల్గొనడం ఉత్తమం అన్నారు. మధుమేహం, రక్తపోటు వంటి రోగాలను దూరంగా ఉంచుతుం దన్నారు. అనేక రోగాల నుంచి మనిషిని దూరం చేసి మానసిక ప్రశాంతతను అందిస్తుందన్నారు. నేటి ఆధునిక యుగంలో పిల్లలను క్రీడల పట్ల ఆసక్తి పెంచేలా చేయడంలో తల్లితండ్రులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వతహాగా ఫుట్ బాల్ ఆటగాడైన సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడంలో ముందుందని ఆయన అన్నారు. క్రీడా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇంటూరి రవికుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ సెక్రటరీ నరేష్, భద్రాద్రి కొత్తగూడెం బ్యాట్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇంటూరి రవికుమార్, కార్యదర్శి సావిత్రి, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు యుగంధర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్లు యనమదల వేణుగోపాల్, యుగంధర్, కరీమ్ పాషా, జయప్రకాష్, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు తమ ప్రతిభతో జాతీయస్థాయికి ఎదగాలి




**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** గెలుపు, ఓటమిని క్రీడాకారులు సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కే సాబీర్ పాషా క్రీడాకారులకు సూచించారు. శుక్రవారం శ్రీనివాస కాలనీలోని మినీ స్టేడియంలో నిర్వహించిన క్రీడ పోటీల్లో గెలుపొందిన క్రీడా జట్లకు షీల్డులు, ప్రశంశా పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ విద్యాసంస్థలు, పాలకులు, విద్యార్థుల తల్లిదండ్రులు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు అందుతాయని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని అన్నారు. భద్రాద్రి జిల్లాలో క్రీడాకారులకు కొదువలేదని, వారికి కావాల్సిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు రాష్ట్ర, జీతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబర్చి జిల్లాకు వన్నె తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధక్షులు డాక్టర్ యుగేందర్ రెడ్డి, కార్యదర్శి మహీధర్, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, క్రీడా అధికారులు, పిఎటి లు క్రీడాకారులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు




**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) -** క్షేత్రస్థాయి క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్-2024 టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు తెలిపారు. కొత్తగూడెం రామచంద్ర డిగ్రీ కళాశాల ఆవరణలో గురువారం రాత్రి ఖోఖో, బాస్కెట్ బాల్,బాక్సింగ్, కరాటే, స్విమ్మింగ్, పవర్ లిఫ్టింగ్, యోగ విజేతలకు స్పోర్ట్స్ అధికారి పరంధామరెడ్డి, స్కూల్ గేమ్స్ సెక్రటరీ నరేష్ తో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విజేతలకు అభినందనలు తెలియచేసిన ఆయన జిల్లాలో క్రీడాకారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటెందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేత్రుత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు అనుగుణంగా భారీ ఎత్తున నిధులు కేటాయించి క్రీడలను ప్రోత్సహిస్తుందని నాగా సీతారాములు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్ లు, క్రీడాకారుల తల్లి, తండ్రులు పాల్గొన్నారు.

# సరిలేరు నీకెవ్వరు?

### వరి పొట్టు... గుట్టు రట్టు

### రేషన్ దందాలో సరికొత్త రూటు

### పట్టుకున్న రెవిన్యూ అధికారులు



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :** కూటికోసం కోటి విద్యలు అన్నట్టు పేదలకు అందాల్సిన ప్రజా పంపిణీ బియ్యం పక్కదారి పట్టించడంలో అనేక సరికొత్త అడ్డ దారులను ఎంచుకుంటున్నారు.సంబంధిత అధికారుల నిఘా లేకపోవడం తో రేషన్ దందా అడ్డు అదుపు లేకుండా కొనసాగుతుంది. సరిలేరు మీకు ఎవరు అన్నట్లు ఈ దందాలలోను సరికొత్త వ్యూహాలను అనుసరిస్తూ వకింత ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు.వివరాల్లోకెళితే మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలో గల చౌక దుకాణం-5 లో నిల్వ ఉన్న రేషన్ బియ్యం లో వ్యత్యాసం ఉందని విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక ఇంచార్జ్ తాహాసిల్దార్ వనిజ ఆదేశాల మేరకు గిరిధావర్ కాజా మొయిద్దీన్ ఖాన్ వెళ్లి తనిఖీ చేయగా 33 క్వింటాల రేషన్ సంచుల్లో వరి పొట్టు నింపి ఉండటంతో షాప్పు సీజ్ చేసి యజమాని మోత్కూరి వేద మహేశ్వరి పై 6ఏ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.మిగిలిన 25 క్వింటాల బియ్యాన్ని అదే గ్రామంలో ఉన్న మరొక రేషన్ షాప్కు అప్పించడం జరిగిందని,తదుపరి ఉత్తర్వుల కోసం సివిల్ సప్లై అడిషనల్ కలెక్టర్ ఖమ్మం కు సమాచార అందించినట్లు ఆయన తెలిపారు.





# ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ధాన్యాన్ని విక్రయించాలి





### రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

### అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన వేగంతో కొనుగోళ్లు చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ఆదేశించారు. శుక్రవారం చంద్రుగొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా చంద్రుగొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో గుంపెన సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రైతులు తమ ధాన్యం 17 శాతం వచ్చేలా వడ్లను ఆరబెట్టుకొని, తూర్పాల పోసి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాలోత్ బోజ్యా నాయక్ అదనపు కలెక్టర్ ను కలిసి వ్యవసాయ మార్కెట్లో రైతులకు ఇబ్బంది కలిగించేలా జామాయిల్ మొక్కలు వేయడం జరిగిందని,వాటిని వెంటనే తొలగించి రైతులకు ఉపయోగపడేలా చేయాలని కోరారు. చంద్రుగొండ మండలంలో అత్యధికంగా పత్తి మిర్చి వరి సాగు చేయడం జరుగుతుందని, చంద్రుగొండలో వ్యవసాయ మార్కెట్ యార్డు ఉండి కూడా కనీసం వరి, పత్తి, కొనుగోలు చేయడం లేదని. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే సైతం మార్కెట్ యార్డులో విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, వచ్చే ఏడాది నుంచి అయినా వ్యవసాయ మార్కెట్ ద్వారా వరి, పత్తి, మిర్చి, కొనుగోలు అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎస్కే అక్బర్ బాబా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, సేవాదళ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, కేసరి కిరణ్ రెడ్డి, చాపలమడుగు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యబద్ధంగా పద్ధతి ప్రకారం మహాసభలు జరిపేది సిపిఎం పార్టీ ఒకటే






## సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** పార్టీ మహాసభలను ప్రతి మూడు ఏళ్లకు ఒకసారి ప్రజాస్వామ్య బద్దంగా పద్ధతి ప్రకారం నిర్వహించేది దేశంలో ఒక సిపిఎం పార్టీ మాత్రమేనని సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం ఇల్లందులో సిపిఎం పార్టీ మూడవ జిల్లా మహాసభలు ప్రారంభానికి ముందు పట్టణంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు కవాతు ప్రదర్శన నిర్వహించారు. పార్టీ జిల్లా మూడవ మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతు మూడేళ్ల కాలంలో సిపిఎం పార్టీ దేశంలో జిల్లాలో ఏం చేసింది.. రానున్న కాలంలో ఏం చేయాలి.. ప్రజా ఉద్యమాలను ఏవిధంగా నిర్మించాలి...జిల్లాలో ప్రజా సమస్యలు ఏమున్నాయి.. ప్రజలను వేధించే సమస్యలు ఏమిటి కాంగ్రెస్ పార్టీ పాలన ఎలా ఉంది... ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చరా లేదా పోరాటం ఎలా చేయాలి ఈ విషయంలో సిపిఎం పార్టీ వైఖరి ఏమిటనేది తెలియజేస్తామన్నారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి పార్లమెంటులో దేశ హోం శాఖ మంత్రి అమిత్ షా అవమానకరంగా మాట్లాడటం సరైంది కాదన్నారు. అంబేద్కర్ ను మొక్కుతే హక్కులు వచ్చాయని, ఆయనని తలిస్తే రిజర్వేషన్లు వచ్చాయని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగిందని గుర్తు చేసారు. దేశంలో మనువాద సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తుందన్నారు. అంబేద్కర్ అన్ని కులాలు సమానమేనని ఆర్థికంగా అందరు ఎదగాలని కుల నిర్మూల చేయాలని అన్ని కులాలకు సమానంగా అన్ని వసతులు ఉద్యోగాలు లభించాలని అంబేద్కర్ చెప్తుంటే బిజెపి నరేంద్ర మోడీ మనువాద సిద్ధాంతాన్ని తీసుకొచ్చి కులాల వారీగా విభజించి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని క్రమేపి లేకుండా చేయాలని నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ పై అవమానకర వాక్యాలు చేసిన హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్థిక రంగంలో దేశ సంపదను లక్షల కోట్లు సంపాదించిన అదానీ అంబానీలకు ఇంకా సంపద చాలదన్నట్లుగా వారి వద్ద నుండి లక్షల లంచాలు తీసుకుంటూ నరేంద్ర మోడీ ప్రభుత్వం వేల కోట్లు దోచి పెడుతూ కుబేరులను చేస్తున్నారన్నారు. అదాని చేసిన మోసాలను అవినీతిని అమెరికా ప్రభుత్వం బయట పెట్టినప్పటికీ మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కెసిఆర్ కుటుంబ పాలన నిర్బంధ పాలన సాగించాడని 10 ఏళ్ల పరిపాలనలో కెసిఆర్ రెండు లక్షల రుణమాఫీ అందరికీ అందలేదని కొత్త పెన్షన్ ఇవ్వకుండా రేషన్ కార్డు ఇవ్వకుండా ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి నియంతృత్వ పోకడలతో పేదవారిని పట్టించుకోకుండా అహంకారంతో పేదవారికి మధ్యతరగతి వారికి అండగా ఉండకపోవడం వల్ల ప్రజలకు దూరమై ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయాడు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం అవుతుందని ప్రజా పాలన విజయోత్సవం జరుపుకుంటూ ప్రగల్ బాల్ తప్ప మరేమీ లేదన్నారు. ఆరు గ్యారంటీలలో 400 పథకాలను చేర్చి ఒక బస్సు పథకం తప్ప సంవత్సరం కావస్తున్నప్పటికీ ఏ పథకం అమలు కాలేదన్నారు.లగచర్లలో ఎర్రజెండా పోరాటం వలన ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీ రద్దు అయిందని, రైతుల దగ్గర తీసుకున్న 1300 ఎకరాల తిరిగి ఇచ్చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం ఎర్ర జండా విజయమేనన్నారు. అక్కడ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉన్నప్పటికీ ఎమ్మెల్యేలు ఎంపీలు లేని ఎర్రజెండా పార్టీ పోరాటం వల్ల అక్కడ విజయం సాధించామన్నారు. ఎర్రజెండా వామపక్ష పార్టీలు లేని చోట అభివృద్ధి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యదర్శిలు నున్న నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ వ్యవస్థాపక నాయకులు పి రాజారావు, పి సోమయ్య, కవి కే. ఆనందా చారి, మచ్చ వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్,మాజీ ఎంపీ మీడియం బాబురావు, సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, పిట్టల రవి, శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# నాకు ప్రాణ రక్షణ కల్పించండి – మాణిక్యమ్మ




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** తాను 1967లో కొనుగోలు చేసిన స్థల విషయంలో తనకు ప్రాణ రక్షణ కల్పించాలని బాధితురాలు మాణిక్యమ్మ అధికారులను కోరారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 1967లో మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో కొంత స్థలాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అదే ప్రాంతానికి చెందిన కొందరు ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని కుట్రలు పన్నుతున్నారని, తనపై దాడి చేసేందుకు సైతం ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై ఇల్లందు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా అధికారులు వచ్చి అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను నిలిపివేయాలని కోరారు. ఆ స్థలానికి సంబంధించిన ఆధారాలను రెవెన్యూ, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖ అధికారులకు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు వారు చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు.

# రాష్ట్రస్థాయి సీఎంకప్ బాస్కెట్బాల్ పోటీలకు పాల్వంచ విద్యార్థులు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాస్థాయి సీఎం కప్ బాస్కెట్బాల్ టోర్నమెంట్లో పాల్వంచకు చెందిన బాలుర విభాగం బాలికల విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు. అందులో ప్రతిభా పాటవాలు కనబరిచిన పాల్వంచకు చెందిన యశ్వంత్ కార్తికే, సాయికుమార్, షేక్ ఖాదర్ రాష్ట్రస్థాయి సీఎం కప్ బాస్కెట్బాల్ టోర్నమెంట్ కి ఎంపికయ్యారు. బాలిక విభాగంలో ఓం కారుణ్య, హనన్య, యక్షిత, చందన శ్రీ, సీఎం కప్పు లో స్థానం సాధించారు. రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలు ఈనెల 27 నుండి జనవరి 2 రెండో తారీకు వరకు హైదరాబాదులో జరుగుతాయి. పాల్వంచనుండి ఐదుగురు బాలికలు ముగ్గురు బాలురు క్రీడా నైపుణ్యం కనబరిచి రాష్ట్రస్థాయిలో జరిగే బాస్కెట్బాల్ టోర్నమెంట్ కు ఎంపిక అవటం పాల్వంచకు గర్వకారణం. పాల్వంచ విద్యార్థులను సీనియర్ ప్లేయర్ కోచ్ కేటీపీఎస్ వాసు, నాగేల్ల అనిల్, ఉప్పు శెట్టి రాకేష్, విన్నపన్నూరు హిమ వరుణ్, మునీర్, సురేష్, కిరణ్ , సలీం, షారుక్, సాయిరాం, స్వామి తదితరులు అభినందించారు.

# డైవర్షన్ పాలిటిక్స్‌లకు తెరలేపిన కాంగ్రెస్ ప్రభుత్వం

## కేటీఆర్ పై కేసు నమోదు హేయమైన చర్య..

## హామీలను నెరవేర్చలేకపోగా... కక్ష సాధింపు చర్యలా....?

## టిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు దిండిగల రాజేందర్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** సాధ్యం గాని 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి అధికారములోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చలేక ప్రజల్లో వస్తున్న ఆగ్రహాన్ని పక్క దారి పట్టించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ లకు తెరలేపిందని బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ విమర్శించారు.భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అక్రమ అరెస్టు నిరసిస్తూ శుక్రవారం ఇల్లందు పట్టణ, మండల నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం కావడం వల్లనే ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్ట్ పాలిటిక్స్ నడిపిస్తున్నారనీ, ఇందులో భాగంగానే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమ కేసులకు తెర లేపారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఆటవిక పాలన సాగిస్తుందని ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయలేక ప్రతిపక్ష పార్టీల నేతలపై తప్పుడు కేసులు బనాయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజల్లో కేటీఆర్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారంతో అయన వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని విజ్ఞులైన తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోబోరని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ప్రజాస్వామ్య వాదులు ఇటువంటి అప్రజాస్వామిక విధానాలను ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివెరి సత్యనారాయణ, తెలంగాణ బొగ్గగని కార్మిక సంఘం ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి జాఫర్ హుస్సేన్, మండల ఆత్మ కమిటీ మాజీ చైర్మన్. అజ్మీర్ బావుసింగ్ నాయక్, ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, ఎండి జబ్బర్, గిన్నారపు రాజేష్, సాతాల హరికృష్ణ, రాచపల్లి శీను, చాంద్ పాషా, కాసాని హరిప్రసాద్ యాదవ్,తెలంగాణ ఉద్యమ నాయకుడు. మండల ఉపాధ్యక్షుడు దేరంగుల పోషము, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్.కె ఘాజీ, రామచంద్ర రెడ్డి, మునిగంటి శివ పాల్గొన్నారు.

# హోరా హోరీగా కొనసాగుతున్న సంక్షేమ గురుకులాల స్టేట్ స్పోర్ట్స్ , గేమ్స్





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ పాల్వంచ లో గత రెండురోజులుగా 10వ రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలు హోరా హోరీ గా జరుగుతున్నాయి. స్పోర్ట్స్ మీట్ ఒవరాల్ ఇంచార్జి సట్ల శంకర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. శ్రీనివాస్, టెక్నికల్ మేనేజర్ కె.వాసు ల అధ్వర్యంలో పలు అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. [illegible] సాయంత్రం,రెండవరోజు మధ్యహ్నం వరకు అథ్లెటిక్స్ లో గెలుపొందిన విద్యార్థులకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జాయింట్ సెక్రెటరీ బి.సక్రు నాయక్ మెడల్స్ ప్రధానం చేశారు. ఆయనతోపాటు మల్టీ జోనల్ ఆఫీసర్ కాంపాటి అలివేలు, జోనల్ ఆఫీసర్స్ కొప్పుల స్వరూపరాణి, కొత్తపల్లి ప్రత్యూష, యస్.విద్యారాణి లు విద్యార్థులకు బహుమతులు ప్రధానంచేసి విద్యార్థులనూ అభినందించారు. ఈ కార్యక్రమంలోస్థానిక ప్రిన్సిపాల్ పివియన్ పాపారావు, సీనియర్ ప్రిన్సిపాల్స్ డా.కన్నెకంటి వెంకటేశ్వర్లు, పద్మావతి,యస్పి రాజు, రాధాక్రిష్ణమూర్తి, కె.నాగేశ్వర రావు, గంటేల సునీత, పి.శ్రీలత సూపరింటిండెంట్ సంజీవరెడ్డి, ఐనాల సైదులు, కొండపల్లి రంగారావు, జెవివి ప్రసాదరావు, బోస్, బొక్కనాగేశ్వరరావు, రాజేశ్వర రావు, పి సరోజ, కొమ్మినేని కిషోర్, సత్యనారాయణ, జ్యోతి, రాణి, కె,దీప్తి, జి.కరుణాకర్, డా.మధ్బాబు, సుభాషిణి, యం.ప్రవీణ్ కుమార్, బి.మంగ్య, యస్.రమణ కుమార్, స్థానిక కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.మల్లేష్, దేవిశ్రీ, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ డిప్లొమో ఫలితాలలో విజయ దుంధుబి మ్రోగించిన దరిపల్లి కళాశాల



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)–** శుక్రవారం విడుదల చేసిన పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ డిప్లొమో ఫలితాలలో దరిపల్లి అనంతరాములు కళాశాల డిప్లొమ విద్యార్థిని విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు.సి.ఎస్.సి బ్రాంచ్‌లో పి.స్పందన, మైనింగ్ బ్రాంచ్‌లో షేక్ అమీర్ పాషా, సివిల్ బ్రాంచ్ నందు హీనా హర్షద్, డిప్లమో మొదటి సంవత్సరం ఇంటర్నల్ ఎగ్జామినేషన్‌లో మహమ్మద్ బురానిద్దీన్ కళాశాల నుంచి మొదటి వరుసలో నిలిచారు. అదేవిధంగా డిప్లొమలో జాయిన్ అయిన సామాన్య విద్యార్థిని విద్యార్థులకు నూరు శాతం ఉత్తమ ఫలితాలు సాధించినందుకు కళాశాల అధినేత, ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ హర్షం వ్యక్తం చేస్తూ ఈ ఘనత సాధించిన డిప్లొమ విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు, కళాశాల అకాడమిక్ ఇంచార్జ్, బోధన, బోధనేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఊరు..వాడ మతసామరస్యం వెల్లివిరియాలి

## సమాజహితం కోసం కలిసి ముందుకెళదాం

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజాసామ్య భారత దేశంలో కులమతాలకతీతంగా అన్ని పండుగలను కలిసికట్టుగా జరుపుకొని ఐక్యతను చాటాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఫాస్టర్ల సంఘాల సహకారంతో బైబిల్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం ప్రధాన రహదారిలో 'వాకింగ్ క్రిస్మస్ ర్యాలీ'ని నిర్వహించారు. ర్యాలీ ప్రారంభ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ అనాదిగా కలిసి మెలిసి జీవిస్తున్న ప్రజలను కొందరు స్వార్ధ రాజకీయాలకోసం కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని, ఇలాంటివారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు సేవాభావం, ఆధ్యాత్మికతను అలవర్చుకుంటే సమాజం శాంతియుతంగా ముందుకు సాగుతుందని, తద్వారా దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. ప్రతిఒక్కరు సమాజహితం కోసం పాటుపడాలని సూచించారు. వచ్చే క్రిస్మస్ పండుగను క్రైస్తవ కుటుంబాలు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచనతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చర్చిలవద్ద కలవాల్సిన సదుపాయాలను అధికారులు కల్పిస్తారని తెలిపారు.

# ప్రతీ మహిళ స్వయం సహాయక సభ్యురాలుగా ఉండాలి

## డిఆర్డిఓ విద్యా చందన





**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) –** జిల్లాలో ప్రతి ఇంట్లో ఒక మహిళ తప్పనిసరిగా స్వయం సహాయక సంఘ సభ్యురాలై ఉండాలని డిఆర్డిఓ విద్యాచందన అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలో సెర్ప్ కార్యక్రమాలపై మండల ఏపీఎంలు, సీసీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా డిఆర్డిఓ విద్యాచందన మాట్లాడుతూ గ్రామాల్లోని అన్ని అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా కార్యక్రమాలు రూపొందించాలని అన్నారు. మహిళా గ్రూపులను, గ్రూపులలోని మహిళలను ఎంపిక చేసి వారి సామర్థ్యం, ఆసక్తి ప్రకారం వారికి పథకాలు అమలు చేయాలన్నారు. ఎక్కువ మందికి ఉపాధి కల్పించేలా కార్యక్రమాలు ఉండాలని, అన్ని మహిళా గ్రూపులు కచ్చితంగా క్రియాశీలకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మహిళా సంఘం అభివృద్ధి చెందేలా వ్యాపార అంశాలపై వారికి చైతన్యం కల్పించాలన్నారు. ప్రతి ఇంట్లో ఒక మహిళ తప్పనిసరిగా మహిళా సంఘ సభ్యురాలిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘంలో లేని మహిళలను గుర్తించి వారిని మహిళా సంఘాలలో వేరే విధంగా అవగాహన కల్పించాలని, సి. ఐ.యఫ్ బ్యాంక్ లింకేజ్ పూర్తి చేయాలన్నారు. ఏపీఎంలు, సీసీలు వారి నెలవారి లక్ష్యాలను 100 శాతం సాధించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ, శ్రీనిధి రీజనల్ మేనేజర్, డీపీఎంలు, ఏపీఎంలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 22, 23,24 తేదీల్లో ములుగు జిల్లా ఏటూరు నాగారంలో జరిగే తుడుం దెబ్బ తొమ్మిదవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో మహాసభల విజయవంతం కై గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ మహాసభలకు ఆదివాసి ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మహిళలు, ఉద్యోగస్తులు, విద్యార్థి సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పుణెం శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత వెంకటేశ్వర్లు,జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు వజ్రా ఎర్రయ్య,జిల్లా కోశాధికారి స్వర్ణభాకా కిషన్ రావు, మండల అధ్యక్షులు గోవింద నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి మోకాల మహేందర్, మండల కోశాధికారి జవ్వాజి జోషి తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో కేంద్రమంత్రి అమిషా దిష్టిబొమ్మ దహనం

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలి

## మాల మహానాడు మండల అధ్యక్షుడు బడుగు శంకర్



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం చంద్రుగొండ మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షుడు బడుగు శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి పదవిని అధిరోహించిన మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగం సృష్టికర్త బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు సమర్ధనీయం కాదని. ఇలాంటి వ్యాఖ్యలు వెనుకకు తీసుకుని యావత్ జాతికి క్షమాపణ చెప్పాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రధానమంత్రి మోడీ వెంటనే అమిత్ షాను మంత్రి పదవి నుంచి భర్త చేయాలన్నారు. చట్టసభల్లో సమస్యలపై మాట్లాడకుండా వారి మనసులో ఉన్న మనువాద భావాలను చట్టసభల్లో రుద్దటం కోసం ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారత దేశం లౌకిక దేశం తాడితులు, పీడితులు, అల్ప సంఖ్యాక వర్గాల మైనార్టీలు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, మహిళా హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విమర్శిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసరి రామారావు, బడుగు రాములు, బేతి నాగబాబు, బడుగు గణేష్, దాసరి క్రాంతి, బేతి వంశీకృష్ణ, బడుగు అఖిల్, బేతి దాస్, ఆటో యూనియన్ నాయకులు అన్వర్ హుస్సేన్, పిచ్చయ్య, రాంబాబు, నరసింహారావు, బర్ల నరసింహ, పుల్లయ్య శాంతారావు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలి

## గోపగాని శంకర్రావు



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్ )–** రాజ్యాంగంలో ఉన్నటువంటి 5వ షెడ్యూల్లో ఉన్న ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా టీజేఎస్ పార్టీ ఇన్చార్జి గోపగాని శంకర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నియోజకవర్గ కోఆర్డినేటర్ మూల నాగిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని గతంలో కలెక్టర్లకు వినతి పత్రం అందించామని అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలిసి దరఖాస్తు రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు కాకపోవడంతో వారి మానవ మనుగడకు విఘాతం కలుగుతుందని, ఉన్నత చదువులకు దూరంగా ఉండాల్సి వస్తుందని అన్ని సదుపాయాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ ను 10 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ అమలు గాని హామీలతో, రాష్ట్ర సంపదను కుటుంబ, బంధువులకు దోచి పెట్టడం, పలు ప్రాజెక్టుల పేరుతో కాంట్రాక్టులకు కట్టబెట్టడంతో రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళ్లిపోయిందన్నారు. నాడు రాజు సాగర్ ప్రాజెక్టు గా ఉన్నటువంటి పేరును టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీతారామ ప్రాజెక్ట్ డిజైన్ గా మార్చి ఇల్లందు వైరా, మహబూబాద్, కొత్తగూడెం, పాలేరు ,పినపాక నియోజకవర్గ ప్రాంతాలకు నీరు అందించాల్సి ఉండగా వాటిని మర్చిపోయి సీతారామ ప్రాజెక్టు పేరుతో కాలువ నిర్మాణం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఉద్యమ నాయకుడు అని చెప్పుకుంటున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్లమెంట్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అన్ని సంఘాలు నాయకులు పార్టీల మద్దతు చేపట్టి పార్లమెంట్ బిల్లు పెట్టేందుకు కృషి చేస్తున్న తరుణంలో కనీసం ఢిల్లీకి వచ్చిన పాపాన పోలేదని అలాంటి మోసపూరిత రాజకీయాలు చేసిన కేసీఆర్ ప్రజలు తిరస్కరించి నియంత పాలన నుండి ప్రజా పాలనను తెచ్చుకున్నారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ఆలుబాక, పర్ణశాల, బోడు కొమరారం, వినాయకపురం ,పెద్దగోపతి, సుబ్లెడ్ మండలాల నుండి కొన్ని మినీ మండలాలు చేయాలని అదేవిధంగా ఇల్లందును రెవిన్యూ మండలం గా గుర్తించాలని కలెక్టర్ ను కలవడం జరిగిందన్నారు. ఈనెల 29న పాల్వంచ పట్టణ వేదికగా టీజేఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్లీనరీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కోదండరాం పాల్గొని దిశ నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పార్టీ సభ్యత్వాలు ఏగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం పినపాక కోఆర్డినేటర్ మూల నాగిరెడ్డి మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం ప్రొఫెసర్ కోదండరామును కాంగ్రెస్ ప్రభుత్వంలో క్యాబినెట్ హోదా కల్పించి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు 250 గజాలు ఇంటి స్థలం ఇచ్చి జీవన పరిస్థితులపై అంచనావేసి అతి నిరుపేదలైన ఉద్యమకారులకు పింఛన్ ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. తెలంగాణ సాధనలో కోదండరామ్ చేసిన త్యాగమును గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించేందుకు రాష్ట్ర కాంగ్రెస్ మంత్రులు కృషి చేయాలన్నారు. కేటీపీఎస్ ట్రేడ్ యూనియన్ జిల్లా టిజిఎస్ జనరల్ సెక్రెటరీ రహుఫ్ మాట్లాడుతూ కేటీపిఎస్ ఆరవ దశ నిర్మాణంలో 500 మెగావాట్లు ఉత్పత్తి చేస్తున్న తరుణంలో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పినటువంటి మాటలపై గత ప్రభుత్వం విశ్వాసం కోల్పోయిందన్నారు. ఉత్పత్తిలో పాల్గొన్నటువంటి 300 మంది కార్మికులను వివిధ కారణాలు చేత పక్కన పెట్టడం జరిగిందని అందరిని గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గత ప్రభుత్వంలో ఉన్నటువంటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు మొరపెట్టుకున్న ఉపయోగం లేదన్నారు. వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ చాలా దుర్భర జీవితాలు గడిస్తున్నారని గుర్తు చేశారు. యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఇస్తామని తిరిగి భద్రాద్రి పవర్ ప్లాంట్ లో కల్పిస్తామంటూ రోజులు గడిపారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన చిత్తశుద్ధితో తొలగించిన 300 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సీఎం డి ఎండికి వినతి పత్రాన్ని అందించారని తెలిపారు. కార్మికుల భద్రత కోసం, రోడ్డును పడ్డ 300 కార్మికుల కోసం ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకొని వారి కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని వారు ప్రధాన డిమాండ్ చేశారు. అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల తెలంగాణలోని కొన్ని గ్రామాలు నేటి మునిగే ప్రమాదం ఉందని అట్టి గ్రామాలను వెంటనే గుర్తించి మెరుగైన ఆర్అర్ ప్యాకేజీ, నష్టపోయిన పంట పొలాలకు ప్యాకేజీలను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ టౌన్ సెక్రెటరీ ఖాదర్ బాబా, రఘునాథపాలెం మండల కన్వీనర్ ఉన్నం సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకుల నిరసన



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం బూర్గంపాడు బస్టాండ్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మనువాద భావజాలం కలిగిన మతత్వ బిజెపి నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల చేసిన వ్యాఖ్యలపై రాజ్యసభ వేదికగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసి అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసి సభ్యులు తాళ్లూరి చక్రవర్తి, జిల్లా నాయకులు చల్లా వెంకటనారాయణ, నియోజకవర్గ కనితి కృష్ణ, తలకోల శిరీష రెడ్డి కన్నెపల్లి శివ కవటం వెంకట్రామిరెడ్డి, తిరుపతి ,చంటి ,వీరారెడ్డి, కన్నెపల్లి బేబీ, తేజవతి దేవి, నాగిరెడ్డి, మాధవరెడ్డి, చోటే, బిహారీ, పాషా, దేగల తిరుమలరావు, కేసుపాక రమేష్, పుట్టి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మనిషికి క్రమశిక్షణ ఆభరణం

## -మానవ జన్మ బుద్ధిహీనంగా జీవించడానికి కాదు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** మానవ జన్మ విచ్చల విడిగా, బుద్ధిహీనంగా జీవించడానికి కాదని (ఇస్కాన్) ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్నెస్ ప్రచారకులు నవీన్ అన్నారు.వాల్యూ ఆఫ్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక విశ్వశాంతి విద్యాలయం, మదర్ తెరిసా స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్రమశిక్షణ మనిషికి ఆభరణం అని తెలిపారు. జీవితం అనే "ఫ్రూట్స్ " బాగుండాలంటే నిజాయితీ, క్రమశిక్షణ, ఉన్నత విలువలు వంటి "రూట్స్" బాగుండాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. భక్తి మార్గం తోనే భగవంతుని అర్థం చేసుకోగలమన్నారు.క్రమశిక్షణ ,ఏకాగ్రత, సానుకూల దృక్పథం, విలువలతో కూడిన విద్య అభ్యసించడం ద్వారా లక్ష్యాన్ని చేరుకోవచ్చని వివరించారు. విద్యాంస్థలలో విలువలు నింపేందుకు "వాల్యూ ఎడ్యుకేషన్" అనే పుస్తకాలను అందజేసి పరీక్షలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని తెలిపారు. మనసు నుంచే కోరికలు ఉద్భవిస్తాయి. మనసు అదుపులో ఉంచుకోవడం ద్వారా ఉన్నతంగా ఎదగవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఇస్కాన్ ప్రచారకులు కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

# మధురానగర్ తండా..

## బొలెరో వాహనం ఢీకొని మహిళ మృతి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి డిసెంబర్2 0) మండల పరిధిలోని బొలెరో వాహనం ఢీకొని మహిళా మృతి చెందిన ఘటన సింగరేణి మండలం మధుర నగర్ లో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీ సుల కథనం ప్రకారం మధురానగర్ కు చెందిన గుగులోతు లక్ష్మీ(60) తన భర్త తో కలిసి శుక్రవారం భర్త పెన్షన్ డబ్బుల కోసం భార్యభర్తలు కలిసి ఇంటి నుండి బయలుదేరారు. మధుర నగర్ సెంటర్లో పత్తి లోడ్ చేస్తున్న టాటా బోలోరో ను బొక్కలతండాకు చెందిన వాంకుడోత్ సాయి వేగంగా వెనుకకు వేగంగా నడపడంతో వెనకనే ఉన్న లక్ష్మీ మీదకు వాహనం టైరు ఎక్కింది.దీంతో లక్ష్మీ అక్కడికక్కడే మృతి చెందింది.లక్ష్మి భర్త గుగులోత్ దేశ్యా ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎన్.రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సింగరేణి బాధితులకు సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి డిసెంబర్20 )మండలానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి కార్యాలయం లో పలువురికి పంపిణీ చేసారు.బాధితుల కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పంపిణీ చేశారు. బాధితులకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన ప్రభుత్వం అనేక రూపాలలో ఆదుకుంటుందని రాజశేఖర్ అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మద్దిన్ని చంద్రశేఖర్,రాధాకృష్ణ,తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై కేసు అక్రమం

## -రాజకీయ కక్ష సాధింపు
## -రేవంత్ సర్కారు ఆగడాలను అడ్డుకుంటాం
## -ఫార్ములా - ఈ రేస్‌తో రూ.700కోట్లు లాభం




**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:** ఏదో ఒక విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలన్న లక్ష్యంతో, అక్రమ కేసులతో కక్ష సాధింపులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాల్పడుతుందని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా.. ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా.. ఇలాంటి ఉడత ఊపులకు బెదిరేది లేదన్నారు. శుక్రవారం ఖమ్మం లోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ పై బనాయించిన అక్రమ కేసు ను బీఆర్ఎస్ నేతలు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, బానోతు చంద్రావతి, మాజీ జడ్పీ చైర్మన్ కమల్ రాజ్, గుండాల (ఆర్.జే.సి) కృష్ణ ఖండించారు. వారు మాట్లాడుతూ కేటీఆర్ పై నమోదు చేసిన కేసు రాజకీయ కక్ష లో భాగమేనని విమర్శించారు. ఈ రకమైన కాంగ్రెస్ దుశ్చర్యలు బీఆర్ఎస్ నేతల నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీయలేవని పేర్కొన్నారు. కేటీఆర్ అంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వణుకు పుడుతోందని, ప్రజాసమస్యలపై ఆయన సాగిస్తున్న పోరాటాలకు భయపడి కేసులతో వేధిస్తోందని ధ్వజమెత్తారు. కేటీఆర్ పై తప్పుడు కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ నేతలు ఏదైనా ప్రశ్నిస్తే తట్టుకోలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం దబాయింపు ధోరణితో విచారణల పేరిట అక్రమ కేసులు పెడుతుందని వారు ఆరోపించారు. రాష్ట్రం కోసం, రాష్ట్ర ఇమేజ్ పెంచడం కోసం కేటీఆర్ పని చేస్తే.. ఇవాళ కేటీఆర్ మీద అన్యాయంగా కేసు పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాక్షసానందం పొందుతోందని ఎద్దేవా చేశారు. ఫార్ములా %-% ఈ కార్ రేసింగ్‌పై అసెంబ్లీలో చర్చకు పెడితే సమాధానం చెప్పేందుకు రెడీగా ఉన్నట్లు కేటీఆర్ స్పష్టం చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సీఎం నిరంకుశత్వానికి నిదర్శనమని అన్నారు. అక్రమ కేసులతో బీఆర్ఎస్ ను దెబ్బతీయలేరని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుర్మార్గ విధానాలకు, ఆగడాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పోరాడుతాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్యవాదులంతా కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, బిచ్చాల తిరుమల్ రావు, మాజీ జెడ్పిటిసి వై.వి ప్రసాద్, పార్టీ నాయకుడు తాళ్లూరి జీవన్ కుమార్, జిల్లా మహిళా నాయకురాలు కొల్లు పద్మ, లీగల్ సెల్ నెంబర్ మల్సూర్, మద్దెల విజయ్, ముత్యం కృష్ణారావు, సద్ధం షేక్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం లారీని అడ్డుకున్న రైతులు

## - కిందిస్థాయి ఐకెపి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతుల ఆరోపణ





**పెనుపల్లి సూర్య మేజర్ న్యూస్....** పెనుబల్లి గ్రామ రైతులు గురువారం రాత్రి పెనుబల్లి గ్రామంలో రహదారిపై ధాన్యం లోడుతో ఉన్న లారిని అడ్డుకున్నారు. పెనుబల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులు ఎమ్మెల్యే ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో గత 20 రోజుల క్రితం ఆరబెట్టుకున్నామని 10 రోజుల కింద కాంట కూడా వేశారని తమ ధాన్యాన్ని తరలించకుండా రోడ్డుపై ఆరబోసిన బయట ఊరి ధాన్యాన్ని లోడ్ చేసి తరలిస్తున్నారని ఆరోపిస్తూ లారీని అడ్డుకొని నిరసన చేపట్టారు. అలాగే తుమ్మలపల్లి గ్రామంలో 4 కేజీలు తరుగుకి సమ్మతిస్తే మిల్లర్లు లోడును దించుకుం టారని వి ఓ ఎ సిబ్బంది తెలిపారని దానికి నిరాకరించిన కొందరు రైతులు తమ ధాన్యాన్ని రైతులే సొంతంగా లారీలు మాట్లాడుకుని ఎటువంటి తరుగు లేకుండా మిల్లుకు తరలించుకున్నామని రైతులు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతన్నలకు పెద్దపీట వేస్తూ రైతులు పండించిన ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసే ప్రతిష్టాత్మక కార్యక్రమం చేపట్టింది. ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్, కలెక్టర్, ఉన్నతాధికారులు రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పారదర్శకంగా ఐకెపి కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. పెనుబల్లి మండలంలో ఐకెపి సెంటర్ల వద్ద 5 నుంచి 7 కేజీలు తరుగు తీయాలని మిల్లర్లు అడుగుతున్నారని ఐకెపి సిబ్బంది చెబుతు న్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఐకెపి సెంటర్ల వద్ద కొందరు కిందిస్థాయి సిబ్బంది అత్యుత్సా హం ప్రదర్శిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆరబోసిన ధాన్యం కాంటాలు వేయడం ఆలస్యం అవుతుండడంతో వాతావరణం మార్పులతో ఎప్పుడు వర్షం కురుస్తుందోనని పండించిన పంట ఎక్కడ వర్షం పాలవుతుందోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఐకెపి సిబ్బంది తీరుపై స్థానిక ఎమ్మెల్యేకి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని రైతులు చెబుతున్నారు. ఐకెపి అధికారి ఏపీఎంని చరవాణి ద్వారా వివరణ కోరగా రైతు ధాన్యాన్ని తరలించడం జరుగుతుందని లారీల కొరతతో కొంతమేర ఆలస్యం అవుతుందని లారీలను పంపి ధాన్యాన్ని తరలిస్తామని తెలిపారు.

# పాలకుల నిర్లక్ష్యం అధికారుల అలసత్వంతో బాధపడుతున్న ప్రజలు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** పెళ్ళైన ప్రతి ఆడబిడ్డకు మేనమామ గా బీ ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకాన్ని నేటి కాంగ్రెస్ పాలకులు అమలు చేయడం లో పూర్తిగా విఫలం అయ్యారు. సత్తుపల్లి మండల పరిధిలో 13 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు సెప్టెంబర్ 19 2024 న విడుదల కాగా పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం తో చెక్కు చివరి తేది నా హడావుడి గా ఇవ్వడంతో అవి బ్యాంకులకు తీసుకెళ్లిన లబ్ధిదారులకు బ్యాంకులో చుక్కెదురైంది. సమయం దాటిపోయిన చెక్కులు పంపిణీ చేసి ప్రజలను ఇబ్బంది పెట్టిన తీరును బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ రఫీ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు,సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్ , మాజీ గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా,మాజీ జడ్పిటిసి సభ్యులు కూసంపూడి రామారావు, మండల సీనియర్ నాయకులు దొడ్డ శంకర్రావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి అంకం రాజు తీవ్రంగా ఖండిచారు.సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హయాంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను అంగరంగ వైభోగంగా ఫంక్షన్ హాల్ లో ప్రతి పెళ్లికూతురి కి చీర బహుకరిస్తూ భోజనం పెట్టి మరీ పంపించే వారనీ ఇప్పటి పరిస్థుతులు దానికి భిన్నంగా ఉన్నాయన్నారు.

## త్రివేణి పాఠశాలలో కొనసాగుతున్న మ్యాథ్స్ ఫెస్ట్










**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని గత రెండు రోజులుగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో మ్యాథ్స్ ఫెస్ట్ నిర్వహించడం జరుగు తుంది. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థుల చేత రామానుజన్ నంబర్ నమూనాను, విద్యార్థులు వరుస లుగా నిలబడి రూపొందించడం, గణిత శాస్త్రానికి సంబంధించి శ్రీని వాస రామానుజన్ కి సంబంధించినటువంటి అంశాలతో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. ఈరోజు కార్యక్రమాల్లో భాగంగా గణిత శాస్త్రం పైన క్విజ్, రామానుజన్ టాలెంట్ టెస్ట్, మ్యాథ్స్ టేబుల్స్, రామానుజన్ చిత్రపటం గీయడం మొదలైన అంశాల్లో విద్యార్థినీ విద్యార్థులకు పోటీలు నిర్వహించడం, ఇందులో భాగంగా క్విజ్ కాంపిటీషన్లో బ్లూ , రెడ్ హౌస్ కు సంబంధించిన విద్యార్థులు గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ గణిత శాస్త్రము సర్వశాస్త్రములకు తల్లి వంటిదనీ, గణితంలో ఎవరైతే చక్కని ప్రతిభ కనబరుస్తారో వారు జీవితంలో అత్యంత ఉన్నత స్థానాలను అధిరోహించగలుగుతారని, సర్వశాస్త్రాలను సులభంగా నేర్చుకోగలుగుతారని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గణితశాస్త్రం పైన త్రివేణి పాఠశాల ప్రత్యేకమైన శ్రద్ధ చూపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు గారు సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ గారు మరియు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ అలాగే ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మనమంతా కలిసి కృషి చేయాలి....

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -పేరెంట్, టీచర్స్ మీటింగ్ కు తల్లిదండ్రులు హాజరు కావాలి
### -నేలకొండపల్లి మండల కేంద్రం సింగిరెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మనమంతా కలిసి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం నేలకొండపల్లి మండల కేంద్రం సింగిరెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మండల పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అద్భుతంగా జరుపుతున్నందుకు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందిం చారు. పాఠశాలల్లో పిల్లల కోసం పనిచేయడంలో వచ్చే సంతృప్తి దేనిలో రాదని కలెక్టర్ తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రణాళికాబద్ధంగా మనమంతా కలిసి పనిచేయాలని అన్నారు. పిల్లల హాజరు, పాఠశాలలో నాణ్యమైన బోధన, ఆంగ్ల బోధన, కెరియర్ గైడెన్స్ వంటి వివిధ అంశాలలో విద్యార్థులకు తోడుగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలకు విద్యార్థులు రాని పక్షంలో వెంటనే ఫాలో అప్ చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే బోధనలో నాణ్యత పెం చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పాఠశాలలో ఉన్న ఖాళీ లను పూర్తి స్థాయిలో భర్తీ చేస్తుందని, పిల్లలకు పాఠ్యాంశాలు, అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులలో కూడా మార్పులు చేస్తున్నామని అన్నారు. పిల్లలు ఎదిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితం సాధించేందుకు అవసరమైన అన్ని రకాల సహకారాలు అందించాలని, జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆంగ్ల భాష పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, కెరియర్ గైడెన్స్, ఎక్స్పోజర్ విజిట్స్ చాలా అవసరమని అన్నారు. ప్రైవేట్ పాఠశాల లోని విద్యార్థులకు ధీటుగా మన పిల్లలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పేరెంట్, టీచర్స్ మీటింగ్ లకు తల్లిదండ్రులు కలిసి హాజరు కావాలని కలెక్టర్ కోరారు. పిల్లలపై శ్రద్ధ వహిస్తూ టీచర్లను తల్లి దండ్రులు ప్రశ్నించాలని, ఉపాధ్యాయులతో పాటు ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా కొంత బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. 15 సంవత్సరాల తర్వాత విద్యార్థులు పెద్ద స్థాయికి చేరుకొని నేలకొండపల్లి పాఠశాలను గుర్తుంచుకునేలా మనం పని చేయాలని అన్నారు. వార్షికోత్సవ వేడుకల్లో పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు కలెక్టర్ తో పాటు, ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పక్కా ప్రణాళికతో పని చేయాలి....

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు
### -నిర్మాణ సామగ్రి రోడ్డుపై వేయకుండా చర్యలు
### -రోడ్డు సేఫ్టీ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్, సి.పి.






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పక్కా ప్రణాళికతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రోడ్డు సేఫ్టీ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, సైన్, స్పీడ్ లిమిట్ బోర్డుల ఏర్పాటు, రోడ్డు సేఫ్టీపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్లపై జరిగే ప్రమాదాల నియంత్రణకు మనమంతా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని అన్నారు. రోడ్లపై ప్రమాదాలు జరగడానికి రెండు కారణాలు ఉంటాయని, రోడ్లు బాగా లేకపోవడం, వాహనదారులు నియమాలను అతిక్రమిస్తూ వాహ నాలు నడపడం, వీటి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళికలు తయారు చేస్తూ, వాటి అమలును నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. రాబోయే సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారిని కూడా ఆహ్వానించాలని, జిల్లాలో ఉన్న స్కూల్ జోన్ ఏరియా లను ట్రాక్ చేయాలని, అక్కడ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించాలని అన్నారు. ఫుట్ పాత్ లు ఆక్రమించడం వల్ల ప్రజలు రోడ్లపై నడుస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని, వీటి నివారణ కోసం ఫుట్ పాత్ ఆక్రమణ దారులకు నోటీసులు ఇచ్చి వాటిని తొలగిం చేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. రోడ్లపై నిర్మాణాలకు సంబంధిం చిన సామాగ్రి ఉంచడం వల్ల వాహనాలు జారిపడి ప్రమాదాలకు గురవుతున్నాయని అన్నారు. జిల్లాలో జరిగే నిర్మాణాల వద్ద ఇటుక, ఇసుకను వారి నిర్మాణ స్థలం పరిధిలో పెట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో జాతీయ రహదారులు, స్టేట్ రోడ్లు, పంచాయతీ రోడ్లపై అహేతుకమైన స్పీడ్ బంప్ లను పరిశీలించి తొలగించాలని కలెక్టర్ తెలిపారు. రోడ్లపై బస్సులు ఆగకుండా చూడాలని, బస్సు బే లలో మాత్ర మే బస్సులు ఆపేలా చూడాలని, దీనిపై రోడ్డు రవాణా శాఖకు సూచనలు జారీ చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. రోడ్డు సేఫ్టీ ప్రమాణాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని అన్నారు. రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం, మరమ్మత్తు పనులు సహేతుకంగా ఉండాలని కలెక్ టర్ తెలిపారు. జిల్లాలోని ఇంజనీరింగ్ అధికారులకు రోడ్ సేఫ్టీలో పాటిం చాల్సిన ప్రమాణాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్. హెచ్ లలో ఎక్కడ స్పీడ్ లిమిట్ బోర్డులు కనపడటం లేదని, వీటిని వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న రోడ్డు లకు సంబంధించి సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని అన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పోలీస్ అధికారులు, ఇతర అధికారులు పరిశీలించాలని, అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశాలను తగ్గించేం దుకు మనం కలిసి పని చేయాలని అన్నారు. రోడ్లపై ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. వైరా బ్రిడ్జి దగ్గర రెగ్యులర్ గా సమస్యలు వస్తున్నాయని , జాతీయ రహదారుల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో నూతన బ్రిడ్జి ఏర్పాటుకు అవకాశాలు పరిశీలించాలని అన్నారు. డివైడర్ లేని రోడ్ల పై రాత్రి సమయాల్లో ప్రయాణం కొంత రిస్క్ ఉందని, ఇటువంటి వివిధ సమస్యలకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్&బీ ఎస్ఇ హేమలత, జిల్లా రవాణా అధికారి వరప్రసాద్, పోలీస్, రవాణా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు సమయపాలన పాటించాలి

## -జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కళావతి బాయి



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
జిల్లా లో గల అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య సేవలు నిబద్ధత తో రోగులకు అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి అన్నారు. శుక్రవారం జిల్లాలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో పని చేసే వైద్యధికారులకు, ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ లకు రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యులు సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని, ఉదయం 9.00 నుండి 1.00 గంట వరకు ఒపీ చూసి మూమెంట్ రాసి ఫీల్డ్ కు వెళ్లాలని సూచించారు. ఆసుపత్రిలో గల ఫార్మసీ, ల్యాబ్ సమీక్షించి అవసరం అయిన మందులను ఈ ఔషది ద్వారా ఇండెంట్ చేసి రోగులకు సరైన మందులను పంపిణి చేయాలన్నారు. ల్యాబ్ లో జరిగే పరీక్షలు, ల్యాబ్ కు సంబందించిన పరికరాలను వెంటనే ఏర్పాటు చేసి టెస్టులు నిర్వహించడం ద్వారా రోగులకు ఏ ఇబ్బంది లేకుండ చూడాలన్నారు. అలాగే స్థాఫ్ అందరు అటెండెన్స్ టైం ప్రకారం వేయాలని, ఆరోగ్య కార్యక్రమాలు మతాశిశు సంక్షేమం, వ్యాదినిరోధక టీకాలు, అసంక్ర ̆మణ, సంక్రమణ వ్యాదుల నియంత్రణ కార్యక్రమాలు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని చెప్పారు. పని చేస్తున్నారు దానిని హెచ్ ఎం ఐ ఎస్ పోర్టల్ నందు అప్డేట్ చేయలేకపోతున్నారని, వాటిని అప్డేట్ చేసి లక్ష్యాలను సాధించి జిల్లాను వైద్య ఆరోగ్య సేవలలో ముందుంచాలని కోరారు. సికిల్ సెల్ అనేమియా పరీక్షలు 100 శాతం చేయాలన, తమ పరిధిలో గల హాస్టల్, గురుకులాలు, స్కూల్స్ నందు ఎప్పటికప్పుడు విజిట్ చేసి పిల్లల ఆరోగ్య సమస్యలకు తగిన చికిత్సలు అందించాలని కోరారు. తన అనుమతి లేకుండ సెలవులు పెట్టారాదనీ, తగు సమాచారన్ని పంపాలని చెప్పారు. క్వాలిటీ ఎస్సూరెన్స్ కొరకు కొన్ని పి హెచ్ సి లలో సబ్ సెంటర్లను ఎంపిక చేశామని వాటిని అన్ని విధా లా తయారు చేయాలని ఆదేశిం చారు. రాష్ట్ర, కేంద్ర స్థాయి అధికా రులు కొన్ని కార్యక్రమాల అమలు తీరును పరీక్షించాటానికి వస్తున్నారని వారికి తగు సమాచారన్ని ఇవ్వాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రల పని తీరు మెరుగు పడక పోతే చర్యలు తప్పవని అన్నారు. డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ డాక్టర్ సైదులు మాట్లాడుతూ మాతా శిశు సంక్షేమ కార్యక్రమంలో జిల్లా వెనుక పడుతున్నామని వాటిని ఎప్పటికప్పుడు వైద్యులు సమీక్షించాలని కోరారు. పిఓ (ఎయిడ్స్ & లెప్రసీ )డాక్టర్ బిందు శ్రీ మాట్లాతు జిల్లా లెప్రసీ సర్వే ను విజయవంతం చేసి లెప్రసీ కేసులను గుర్తించి తగు చికిత్సలు అందించాలని కోరారు. పిఓ సిహెచ్ఐ డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ వ్యాది నిరోధక టీకాలు కొన్ని పీహెచ్సీలు తక్కువగా నమోదు అవుతున్నాయని ఎప్పటికి అప్పుడు అప్ డేట్ చేయాలని, ఆర్ బి.ఎస్.కె కార్యక్రమంలో డాక్టర్ లు పర్యవేక్షించాలని కోరారు. పి ఓ ఎన్ సి డి డాక్టర్ రామారావు మాట్లాడుతూ అసంక్రమణ వ్యాధులు కార్యక్రమం అమలును పగడబందీగా చేయాలని కోరారు. పి ఓ (ఎన్ సీ వి బి డి సి)డాక్టర్ వెంకట రమణ మాట్లాడుతూ సిఖేల్ సెల్ అనిమియా కార్యక్రమంలో ట్రైబల్ పీపుల్ కు రక్త పరీక్షలు జరిపి, సిఖిల్ సెల్ అనిమియా గుర్తింపు లో సహకరించాలని, తద్వారా ప్రజలను రక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డెమో సాంబశివరెడ్డి, డీపీవో దుర్గ పాల్గొన్నారు.

# ఇన్ఫోసిస్ సంస్థను సందర్శించిన యస్.బి.ఐ.టి. విద్యార్థులు






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రముఖ బహుళజాతి సాఫ్ట్వేర్ సంస్థ ఇన్ఫోసిస్ ను తమ కళాశాల మొదటి సంవత్సరం సి.యస్.ఈ. వి ద్యార్థులు సందర్శించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం హైదరా బాద్ లోని పోచారం క్యాంపస్ ను సందర్శించి సాఫ్ట్వేర్ రంగంలో పని తీరును విద్యార్థులు అర్థం చేసుకునేలా సంస్థ ప్రతినిధులు ప్రెజెంటేషన్ ఇచ్చారని తద్వారా సాఫ్ట్వేర్ ప్రాజెక్టుల డెవలప్మెంట్ మరియు టెస్టింగ్ పై అవగాహన కలుగుతుందని వారు తెలిపారు .తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) మరియు ఇన్ఫోసిస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో తమ కళాశాల విద్యార్థులకు ఈ అవకాశం దొరికిందని, గత సంవత్సరం తాము ఇన్ఫోసిస్ తో చేసుకున్న అవగాహనా ఒప్పందం ఇందుకు దోహదపడింది అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ ద్వారా తమ విద్యార్థులకు ఉచితంగా పలు ఆధునిక కోర్సులు అందించగలిగాం అని వారు తెలిపారు. ఇన్ఫోసిస్ సంస్థకు, టాస్క్ స్టేట్ హెడ్ దినేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ మరియు జనరేటివ్ ఏ ఐ వంటి అడ్వాన్స్డ ప్రాజెక్ట్ పై ఇన్ఫోసిస్ ప్రతినిధుల ప్రెజెంటేషన్ తమ విద్యార్థుల ఆలోచనలను మార్చాయని, రానున్న రోజులలో సంస్థ చేపట్టనున్న ప్రాజెక్ట్స్ ఆసక్తిని కలిగించాయని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. మొదటి సంవత్సరం నుండే విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెట్టించడం ద్వారా భవిష్యత్తులో సమాజ హితమైన ప్రాజెక్ట్ చూడగలమని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ సంస్థ రిలేషన్షిప్ మేనేజర్ నివాస్, సిమ్రాన్ తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్లు లేరని నిరసన వ్యక్తం చేసిన కస్తూర్బా గాంధీ విద్యార్థులు

**-సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**
**-విద్యార్థులకు మద్దతు తెలిపిన ఏఐఎస్ఎఫ్ నాయకులు**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**
పాల్వంచ పట్టణ కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు విద్యను బోధించే టీచర్లు 10వ తేదీ నుండి సమ్మెలో ఉండటం వల్ల విద్యార్థులకు ఎలాంటి క్లాసులు జరగడం లేదని పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో టీచర్లు లేకపోవడం వాళ్ళ విద్యార్థులు అయోమయంలో విద్యార్థులు ఉన్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్ అన్నారు. శుక్రవారం కస్తూర్బా ఎదుట నిరసన తలుపుతున విద్యార్దులకు ఏఐఎస్ఎఫ్ మద్దతుగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సంఘీభావ తెలిపారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ టీచర్లు చేస్తున్నటువంటి సమ్మెకు ప్రభుత్వం స్పందించాలిని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి తక్షణమే విధులకు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, పాఠశాలలో పరీక్షలు టైం టీచర్లు అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థుల చదువులు ఆగమవుతున్నాయని, తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు టీచర్లు అందుబాటులో ఉండేలా చూడలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల సుజన్ మోటా రాజు పవన్ కళ్యాణ్, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే సంపూర్ణత అభియాన్ విజయం

## - నీతి అయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-**
సంపూర్ణత అభియాన్ కార్యక్ర మాలను అన్ని ఆకాంక్షిత జిల్లాలు, ఆకాంక్షిత మండలాలు విజయ వంతంగా పూర్తి చేశాయని నీతి అయోగ్ సీఈవో బివిఆర్. సుబ్రహ్మణ్యం అన్నారు. ఆకాంక్షిత జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 112 ఆకాంక్షిత జిల్లాలు, 500 ఆకాంక్షిత మండలాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా విద్యా, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలలో ఇచ్చిన లక్ష్యాలను సంపూర్ణంగా సాధించ గలిగామని తెలిపారు. ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ప్రాజెక్టులను వచ్చే సంవత్సరం ఫిబ్రవరి లోపు పూర్తి చేయాలని అన్ని ఆకాంక్షిత జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఆకాంక్షిత జిల్లాల, మండలాల అభివృద్ధికి మరింత ప్రోత్సాహం అందిస్తామని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఆకాంక్షిత జిల్లా, ఆకాంక్షిత మండలమైన గుండాలలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమం ద్వారా చేపట్టే అభివృద్ధి పనుల పురోగతిపై నివేదికలు సమర్పించాలని, త్వరితగతిన పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో సిపిఓ సంజీవరావు, యాస్పిరేషన్ బ్లాగ్ ప్రోగ్రాం ఫెలో నవనీత్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డా. బి. ఆర్.అంబేద్కరే మా దేవుడు

## -ఎస్.సి. వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి





**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-**
భారతరత్న,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అనుచిత వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట మాలవ ుహానాడు సెక్రెటరీ జనరల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్.సి. వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ ఎస్. మధుసూదన్ రావు (చిన్ని )అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టెలిఫోన్ ఎక్చేంజి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఎస్. సి, ఎస్.టీ., బిసి నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి డా. బి. ఆర్.అంబేద్కరే మా దేవుడు...అంటూ నిందలు చేసారు. అనంతరం మధుసూదన్ మాట్లాడుతూ శాంతి భద్రతలు పరిరక్షించే హెూమ్ మంత్రి అయి ఉండి, ఆ విధంగా మాట్లాడటం సరికాదన్నారు. డా . అంబేద్కర్ని మన దేశమే కాకుండా చాలా ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని, డా. బి. ఆర్.అంబేద్కర్ ని ఎంత గౌరవిస్తే ప్రపంచ దేశాలలో భారతదేశం గౌరవ ప్రతిష్టలు అంతగా ఇనుమడింపబడతాయని అన్నారు.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, రాజ్యాంగ కర్త అని ఆయన ఆలోచన పునాదులపైనే నేడు నవ భారత నిర్మాణం జరుగుతావుందన్నారు. అంబేద్కర్ ని ఎవరు , హేళన చేసినా అది భారత దేశ ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడమేనని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పార్లమెంటరీ కమిటీ, ప్రధాన మంత్రి ఈ సంఘటనపై తగిన చర్యలు తీసుకోవాలని, అమిత్ షా ఈ విషయమై క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు ఎవరు చేసినా దేశ ప్రజలనుండి తిరుగుబాటు తప్పదని మధుసూదన్ రావు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట మాలమహానాడు కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్.సి. వ ర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో. కన్వీనర్ కూరపాటి రవీందర్, జిల్లా అధ్యక్షుడు సబ్బారాపు నాగేందర్ (బుస్సి )జిల్లా కార్యదర్శి జల్లా రాజేష్, బి సి సంఘ నాయకులు జే. శ్రీనివాస్,కొంగల మధు,ఎస్. కృష్ణ , మళ్ళొజీ విట్టల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### ఎమ్మెల్సీ కవితకు వినతి పత్రం అందించిన జిఎల్‌బికెఎస్, ఐఎఫ్‌టుయు రాష్ట్ర నాయకులు



**ఇల్లందు టౌన్ సూర్య (మేజర్ న్యూస్) :** సింగరేణిలో పనిచేస్తున్న అన్నివిభాగాలకు చెందిన 30 వేలమంది కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిఎల్ బి కే ఎస్, ఐ ఎఫ్ టు యు రాష్ట్ర నాయకులు కోరారు. శుక్రవారం ఎమ్మెల్సీ కల్వకుంట కవిత ను ఐఎఫ్టియు,జిఎల్‌బికేఎస్ రాష్ట్ర నాయకులు హైదరాబాదులోని సింగరేణి జిఎం ఆఫీసులో కల్వకుంట్ల కవితను కలిసి ఎస్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోసింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్ష కార్యదర్శులు జె. సీతారామయ్య,ఎండి రాసుద్దీన్,ఐ ఎఫ్ టు యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి.అనురాధ,ఎం శ్రీనివాస్ కొండపల్లి శ్రీనివాస్ లు కాంట్రాక్టు కార్మికుల సమస్యలను ఆమెకువివరించారు. సింగరేణిలో అన్నివిభాగాల. లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ రూ 5000ల బోనస్ ను వెంటనే చెల్లించాలి. సింగరేణి వ్యాప్తంగా ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలి. ఓబి డ్రైవర్లకు ఆపరేటర్లుగా గుర్తించాలని కోరారు.రక్షణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాన్ని ఆదుకోవాలని, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు.అదేవిధంగా సంస్థలో పలు సమస్యలను వివరించారు. కల్వకుంట్ల కవితను కలిసిన ప్రతినిధి వర్గంలో సింగరేణి కొత్తగూడెం రిజీయన్, రామగుండం రీజియన్,బెల్లంపల్లి రీజియన్ల నుండి యూనియన్ నాయకులుకె.వాసు,ఎ మంగీలాల్, రాజేందర్,మేకల రామన్న, నర్సింగ్, చారి తదితరులు పాల్గొన్నారు.

# జెకె 5 ఉపరితల గనిలో పర్యటించిన డైరెక్టర్(పిపి) వెంకటేశ్వర్ రెడ్డి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా జెకె5 ఉపరితలగనిలో సింగరేణి సంస్థ డైరెక్టర్(ప్రాజెక్ట్,ప్లానింగ్) జి.వెంకటేశ్వర రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఓసి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.యం వీసం కృష్ణయ్య ను అడిగి తెలుసుకున్నారు. తరువాత డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, బొగ్గు ఉత్పత్తి మరియు రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అంతేకాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమి0చాలన్నారు.ఈ కార్యక్రమం ఎస్ ఓ టు జి ఎం బొల్లం వెంకటేశ్వర్లు,జె.కె ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ . కృష్ణమోహన్ మేనేజర్ పూర్ణచందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివ ప్రసాద్, సర్వే అధికారులు శ్రీనివాస్, నాగేశ్వరరావు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# న్యాయపరమైన డిమాండ్లుపరిష్కరించండి




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన దీక్ష 11వ రోజుకు చేరిందని వెంటనే న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్యోగులు శుక్రవారం టేకులపల్లిలో విజ్ఞప్తి చేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని,తక్షణమే మినిమం టైం స్కేల్ అమలు చేయాలని ,విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని, విద్యాశాఖలో విలీనం చేసి, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సెలవులు ఇతర హక్కులు అమలు చేయాలని కోరారు.గత సంవత్సరంలో బిఆర్ఎస్ ప్రభుత్వ ఉన్న సమయంలో, తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన, సమ్మెలో 22 రోజులు చేయడం జరిగిందని , ఆనాటి కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి , మా ప్రభుత్వం వచ్చి న30 రోజుల్లోనే సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని, రెగ్యులరైజ్ చేసి,ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని హక్కులు కల్పిస్తానని చెప్పడం జరిగిందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన ,మా హక్కులు ఇంకా నెరవేరకపోవడంతో ఈనెల 6 నుండి 10వ తేదీ వరకు నిరసన చేపట్టడం జరిగిందని, తర్వాత ఈనెల 10 నుండి పూర్తిగాఎంఆర్ సి,సిఆర్ సి, కెజిబివి , భవిత కేంద్రాలలో పని చేస్తున్న ఉద్యోగులందరు, సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న మొత్తం 92 మంది ఉద్యోగులు సమ్మెలో ఉన్నట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అధికారులు పగడ్బందీగా నిర్వహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ఆదేశించారు. శుక్రవారం తిప్పనపల్లి రెవిన్యూ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆన్ లైన్ ద్వారా నమోదు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి ఇందిరమ్మ ఇళ్ల ఆన్ లైన్ సర్వే ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. సర్వేలో పాల్గొంటున్న అధికారులు ఎలాంటి తప్పులు లేకుండా సర్వేను పగడ్బందీగా నిర్వహించాలన్నారు. చంద్రుగొండ మండల వ్యాప్తంగా 9048 మంది ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. వాటిలో ఇప్పటివరకు 3100 మంది దరఖాస్తులను అధికారులు అన్ లైన్ సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ నెల 31వ తేదీ లోపు ఇందిరమ్మ ఇళ్ల సర్వే 100 శాతం పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎస్కే అక్బర్ బాబా, సీనియర్ అసిస్టెంట్ రఘు, సర్వేయర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీజ్యోతిబాపూలేపాఠశాలలోవైద్య శిబిరం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బీసీ పాఠశాల విద్యార్థులకు సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి.కందుల దినేష్ వైద్య శిబిరం నిర్వహించినట్లు శుక్రవారం తెలిపారు. పిల్లలను పరీక్షించి ,అవసరమైన వారికి రక్త పరీక్షలు ,చేసినట్లు తెలిపారు. అపరిశుభ్రమైన ప్రదేశాలలో అమ్మే ఆహార పదార్థాలు, జంగ్ ఫుడ్ తీసుకోవద్దని సూచించారు. వంటశాలను పరిశీలించి, వంట పాత్రలను సబ్బు పూర్తిగా పోయేంతవరకు , వేడి నీటితో శుభ్రపరచి ఉపయోగించాలని, కూరగాయలను 15 నిమిషాలు ఉప్పునీటిలో నానబెట్టి ,పరిశుభ్రంగా కడిగిన తర్వాతనే ఉపయోగించుకోవాలని, వంట చేయడానికి ముందు వంటవారు అన్ని రకాల పరిశుభ్రతలు పాటించాలని, ఈగలు పెరగకుండా వంటశాల సరుకులు కూరగాయల నిల్వ గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రత నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దని, వేడిగా ఉన్న ఆహార పదార్థాలనే వడ్డించమని వంట సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సిబ్బంది రేష్మ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# 23వ వార్డు కూలీ లైన్ లో మమ్మురంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

### దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇంటికి వెళ్లి ఎంక్వైరీ చేస్తున్న ఇందిరమ్మ కమిటీ, అధికారులు



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) –** కొత్తగూడెం మున్సిపాలిటీ 23వ వార్డు కూలీ లైన్లో ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరింటికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు మున్సిపల్ అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి మమ్మురంగా సర్వే నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ చైర్మన్ వార్డు కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎవరు ఆందోళన చెందవద్దని ప్రతి ఇంటికి స్వయంగా కమిటీ సభ్యులు అధికారులు వచ్చి ఎంక్వైరీ చేసి అర్హులను గుర్తిస్తారని తెలిపారు.గతంలో పాత కొత్తగూడెంలో ఇంటి స్థలాలు వచ్చిన వారిని కూడా గుర్తించి వారి దరఖాస్తులు కూడా ఎంక్వయిరీ చేసి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు ఇప్పిస్తామని ఆశ పెట్టి డబ్బులు లాగే దళారుల మాటలు విని మోసపోవద్దని, ఎవ్వరికీ ఒక్క రూపాయి లంచం ఇవ్వటానికి వీల్లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరినీ గుర్తించి విడతలలవారీగా ఇండ్లు స్థలాలు ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంక్వయిరీ వార్డు ఆఫీసర్ జి. కృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కత్తెర రవీందర్, బత్తుల సురేష్, కాకటి సందీప్, ,ఎం బుచ్చి రాములు, బండి గోపి, ఆర్పి. మీరాబాయి, వార్డు పెద్దలు మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# పాత కొత్తగూడెం ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లులు కేటాయించారు

### 10 వ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ డిమాండ్



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) –** పాత కొత్తగూడెంలో గతంలో ఇళ్ల స్థలాలు పొందిన రామవరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లులు కేటాయించాలని 10 వ వార్డ్ కౌన్సిలర్ మునుగడప పద్మ అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఇందిరమ్మ స్థలాల వద్ద ఏర్పాటుచేసిన లబ్ధిదారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రామవరం లో 1/70 , సింగరేణి యాజమాన్యంలో స్థలాలు ఉన్నందువల్ల రామవరం లో ఇందిరమ్మ ఇల్లులకు అర్హత సాధించే అవకాశం లేకుండా పోతున్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రామవరం ఎంక్వయిరీ లో దరఖాస్తుదారుడుని మీకు సొంత స్థలం ఉన్నదా? ఉంటే అది ఎక్కడ ఉంది అనగా రామవరంలో అనగానే ఆ కాలంలో సొంత యజమాని అనకుండా ప్రైవేట్ ల్యాండ్ అని ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నారు. అలాంటప్పుడు రామవరం ప్రాంత ప్రజలకి ఇందిరమ్మ ఇల్లులు వర్తించటం ప్రశ్నార్ధకంగా మారిందని ఆమె అన్నారు. ఇటు పాత కొత్తగూడెం లబ్ధిదారులకు ఇల్లులు ఇవ్వకుండా, రామవరం లో ఉన్న సొంత స్థలాల లబ్ధిదారులకు ఇల్లులు మంజూరు చేయకపోతే తీరని అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు .అధికారులు ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని పాత కొత్తగూడెం ప్రాంతంలో స్థలాలు పొందిన లబ్ధిదారులకు ప్రత్యేక పద్ధతిలో ఇల్లులు మంజూరు చేయాలని, అలాగే రామవరం ప్రాంత దరఖాస్తుదారులకు కూడా న్యాయం చేయాలని జిల్లా అధికారుల కు ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో లబ్ధిదారులు ఎం కవిత, రమ్య ,గుంజ మంగమ్మ, రాజేశ్వరి ,సాజిద, రావిచెట్టి పద్మ, నిశాంత్ ,అశోక్, ఉపతల శ్రీను ,గుంజ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నూతన వస్త్రాల పంపిణి



**చుంచుపల్లి,సూర్య (మేజర్‌న్యూస్) –** యేసుక్రీస్తు జన్మదిన సందర్భంగా రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పులి. రాబర్ట్ రామస్వామి శుక్రవారం బాబుక్యాంప్ లోని తన స్వగృహంలో వృద్దులకు వితంతులకు, బాబూక్యాంపు పంచాయతీ వర్కర్స్ కు నూతన వస్త్రాలు, చీరలు, దుప్పట్లు పంపిణి చేసారు. అనంతరం అయన మాట్లాడుతూ 2005 నుండి 193 అనాధ శవాలను ఖననం చేయడం తోపాటుగా అంధులకు, అభాగ్యులకు అండగా నిలుస్తూ అనేకమైన సేవ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈనెల 25.న ప్రపంచం అంతటా యేసయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని అందరు సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో రవి. లక్ష్మి. విజయ్. కృష్ణ.శారదా. తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల కుట్టు మిషన్లకు ఉచిత ఆన్లైన్

### ఆన్ లైన్ గడువు ఈ నెల 31 వరకు

### మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి. యాకూబ్ పాషా




**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** మైనారిటీ మహిళలకు 'ఇందిరమ్మ మహిళా శక్తి' పథకములో భాగంగా రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్లను పొందడానికిగాను జిల్లాలోని మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు కొత్తగూడెం లోని పాత డిపో ఏరియాలోని సూర్యోదయ స్కూల్ వద్ద గల మైనారిటీ సంస్థ కార్యాలయంలో ఈ నెల 31 వరకు ఉచితంగా ఆన్లైన్ చేయడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా తెలిపారు. శుక్రవారం స్థానిక మైనారిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యాకూబ్ పాషా మాట్లాడుతూ ఈ యొక్క పథకానికి ధరఖాస్తు చేసుకోవాలనుకునేందుకు గాను 18 నుండి 55 సంవత్సరాల వయస్సు కలిగిన వారు తమ వెంట ఆధార్ కార్డ్, ఓటర్ ఐడి కార్డుతో పాటు కనీస విద్యార్హత 5వ తరగతి స్టడీ సర్టిఫికెట్, తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు, ఇవి రెండూ లేని వారు గ్రామీణ ప్రాంతాలలోని వారైతే రూ. 1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంతాలలో రూ. 2 లక్షల లోపు ఆదాయ దృవీకరణ పత్రం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి తీసుకుని రావాలన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన శిక్షణా సంస్థలు, లేదా తెలంగాణ మైనారిటి ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా టైలరింగ్ కోర్సులో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యతనివ్వబడుతుందని పేర్కొన్నారు. శిక్షణ పొందిన సర్టిఫికెట్లు ఉన్నవారు తమ వెంట సంబంధిత ధ్రువీకరణ పత్రాలు తీసుకుని రావాలన్నారు. ఈ అవకాశాన్ని మైనారిటీ మహిళలు సధ్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక మైనారిటీ నాయకులు హుస్సేన్ ఖాన్, షకీల్, సలీం, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు ఇతర వివరాలకు 8886934260, 8520860785 నంబర్లకు సంప్రదించాలని అన్నారు.

## బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ పత్తి విష్ణువర్ధన్ రెడ్డి నూతన డైరీల వితరణ



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్, బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ మెంబర్ పత్తి విష్ణువర్ధన్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం శుక్రవారం న్యాయవాదులకు నూతన డైరీలు–2025 వితరణ చేశారు. సుమారు 200 న్యాయవాదులకు అందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్అధ్యక్షుడు లక్కి సత్యనారాయణ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్ఆర్ రవిచంద్ర, సాధిక్ పాష,దూదిపాల రవికుమార్,ఎస్ ప్రవీణ్ కుమార్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ఎదుట కాంగ్రెస్ నాయకుల నిరసన

### అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలను ఖండించిన వేల్పుల

### కేంద్ర మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నిరసన తెలిపారు. నల్ల కండువాలతో, ప్లకార్డులు ప్రదర్శిస్తూ అమిత్ షా కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు మాట్లాడుతూ భారతరత్న, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అనుచిత వ్యాఖ్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అంబేద్కర్ కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ పలు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించిన గొప్ప విద్యావేత్త అని అన్నారు. దేశ విదేశాల్లో డాక్టరేట్ ను ప్రధానం చేసి విదేశాలు గౌరవించుకున్నాయని, నేటికీ ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ కీర్తింపబడుతున్నారని, ఆయన వల్లే భారత రాజ్యాంగం రూపొందించబడిందని తెలిపారు. రాజ్యాంగం లోని చట్టాలు,శాసనాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని, ప్రతి ఒక పౌరుడు స్వేచ్ఛగా బతుకుతున్నారంటే ఆయన బిక్షేనని అన్నారు. అంతటి మహనీయున్ని పార్లమెంటు సాక్షిగా అమిత్ షా హేళన చేస్తున్నట్లు మాట్లాడడం క్షమార్హమనారు. దీంతో అణగారిన వర్గాల మేధావులు ప్రజలపై బిజెపి,కేంద్ర మంత్రులు అవలంబిస్తున్న విధానాలు మరోసారి బయటపడ్డాయని తెలిపారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుంచి మోడీ బహిష్కరించాలని నరసింహారావు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ నాయకులు ఎదులాపురం గోపాల్ రావు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుల నర్వనేని పుల్లారావు, కొలిపాక వెంకటేశ్వర్లు, రామిశెట్టి నాగేశ్వరరావు, ఇల్లంగి సుందరరావు, బోడ నాగరాజు, దాసరి నాగయ్య, ఇడుపుల రాజు, బాపట్ల పూర్ణయ్య, కత్తి గోపి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా ప్రెస్ క్లబ్ మొదటి వార్షికోత్సవం









### పంచాయతీ కార్మికులకు ఘన సన్మానం..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** గత ఏడాదిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిపే దిశలో ప్రభుత్వ లోపాలను ప్రజా ప్రతినిధులకు తెలియపరిచి ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతున్న ప్రజా ప్రెస్ క్లబ్ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక పంచాయతీ కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన కార్యాలయాన్ని ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రారంభించారు. అనంతరం మహమ్మద్ సలార్ (ధ్వని పత్రిక ) అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో చైర్మన్ షేక్ దస్తగీర్ మాట్లాడుతూ ప్రజా ప్రెస్ క్లబ్ కుటుంబ సభ్యులందరూ సమాజానికి మేలు చేసే దిశలో ప్రజా సమస్యల పరిష్కారానికి కథనాలను రాసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. క్లబ్ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రజా ప్రెస్ క్లబ్ ఎదుగుదలకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ వసీం అక్రమ్ ( ప్రజా జ్యోతి ) బజ్జూరి శ్రీనివాసరావు ( మనమే సాక్ష్యం) దృపతి రంజిత్ నాయుడు ( తెలంగాణ చరిత్ర) మేకల ఉపేంద్ర ( తెలంగాణ పత్రిక) షేక్ ఖాసీం ( అక్షరం) మహమ్మద్ సాలార్ ( ధ్వని) పరిటాల రాంబాబు( ప్రజా ప్రతిభ ) నడ్డి సాయి కుమార్ ( ప్రశ్న ఆయుధం ) గుల్లా రాంబాబు( తెలంగాణం ) యార్లగడ్డ మణికంఠ ( నవభారత్) తంగేళ్ల ముడి శివకృష్ణ ( తెలంగాణ కేసరి) పండూరి కిరణ్( ప్రజాస్ఫూర్తి) డొక్కా గోపి( మన నేటి తెలంగాణ) నీలం రాజేశ్వరి ( ఎల్ టీవీ 99 ఛానల్) బొబ్బిలి రాకేష్ ( వార్త రేఖ) నూనె హనుమంతరావు (ఫోర్ సైడ్స్ ఎలక్ట్రానిక్ ఛానల్) పాల్గొన్నారు.

## ప్రేమ కథ హత్యకు దారితీత

### 15 మందికి జైలు శిక్ష




**కొత్తగూడెంటౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** 15 మందికి జైలు శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా... 2014 సెప్టెంబర్ 8 న గణేష్ నిమజ్జనం సందర్భంగా ఇల్లందు 24 ఏరియాకి చెందిన పులిపాటి లోకేష్ అలియాస్ సాయికుమార్, తన వరుస కు చెల్లెను అవినాష్ ప్రేమిస్తున్నాడని అతనికి వార్నింగ్ ఇవ్వడానికి ఇల్లందు వివిధ ఏరియాలకు చెందిన షేక్ అరీఫ్, నీలిమరి నాగరాజు, దేవరపల్లి జితేందర్ రెడ్డి, ఏలుగు సమంత్,తాళ్లపల్లి వంశీ, బండి శ్రీకాంత్, కరకుపల్లి ప్రేమ్ కుమార్, ఎట్టి వెంకటేశ్వర్లు, దడిగల నరేష్, ఎడారి సంపత్, చింతలచెరువు రఘు, కుండోజు రాజు, బోశాల ఉదయ్ కుమార్, సూరపాక గౌతమ్ లను పిలిపించి అవినాష్ పై ద్వేషం పెంచుకొని వార్నింగ్ ఇవ్వమని తన చెల్లెలిని ప్రేమిస్తున్నాడని చెప్పేసి వార్నింగ్ అని చెప్పి వారిని ఉసిగొలిపినాడు. వారు అవినాష్ తో ప్రమాణం చేయించారు. అదే టైంలో నరేష్ తమ్ముడు శ్రవణ్ కలుగజేసుకొని నీలమర్రి నాగరాజును చెంప మీద కొట్టగా నరేష్ శ్రవణులు దాదాగిరీ చేస్తున్నారని, షేక్ హరీష్ ను నెట్టేశారు. దండు శ్రీను పెద్దమనిషిగా, సతీష్, రమేష్, కృష్ణ, సంతోష్ లు అందరూ వచ్చి వారి గుంపును చెరువు కట్ట వరకు తరిమారు. నీలమర్రి నాగరాజు ఏలుగు సమంత్ అందరికీ ఫోన్ చేసి కరలు పట్టుకొని పదినిమిషాల్లో రమనగా ఆటోలలో అందరూ ఆయుధములతో దిగారు. ఐదుగురు మీద దాడి చేశారు దండు శ్రీను కదలకుండా సతీష్, రమేష్, కృష్ణ,సంతోష్ లకు కూడా రక్త గాయాలు కాగా ఇల్లెందుకు చెందిన మహమ్మద్ ముగ్ధం అలీ అలియాస్ రషీద్ ఇల్లందు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ బి. అశోక్ కేసు నమోదు చేసుకున్నారు. 2017 జూన్ 13 న హాస్పిటల్ లో దండు శ్రీను చనిపోయాడు. అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్స్ ఎన్.రమేష్, ఏ నరేందర్ లు దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 23 మంది సాక్షుల విచారణ అనంతరం, 15 మంది పై నేరం రుజువైంది. ఇల్లెందుకు చెందిన షేక్ అరీఫ్, నేలమర్రి నాగరాజు,, దేవరపల్లి జితేందర్ రెడ్డి, ఎలుగు సమంత్,పులిపాటి లోకేష్, తాళ్లపల్లి వంశీ, బండి శ్రీకాంత్, కాకరపల్లి ప్రేమ్ కుమార్, ఎట్టి వెంకటేశ్వర్లు, దడిగల నరేష్, ఎడారి సంపత్, చింతలచెరువు రఘు, కుండోజు రాజు, బోశాల ఉదయ్ కుమార్, సూరపాక గౌతమ్ లకు మూడు సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కొక్క మనిషి ఒక్కొక్కంటికి రూ 2000ల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి.లక్ష్మి నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,లైజాన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) ఇల్లందు పిఎస్ పిసి శ్రీనివాస్ లు సహకరించారు.

# ప్రజా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక..







### చైర్మన్ గా షేక్ దస్తగీర్.. కార్యదర్శిగా బజ్జూరి శ్రీనివాస్..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** విజయ పదంలో దూసుకుపోతున్న మండల ప్రజా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక ప్రజా ప్రెస్ క్లబ్ నూతన భవనము లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు అందరూ ప్రెస్ క్లబ్ కమిటీ చైర్మన్ గా షేక్ దస్తగీర్ (సూర్య)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ క్రమంలోనే కార్యదర్శిగా బజ్జూరి శ్రీనివాసరావు, ( మనమే సాక్ష్యం ) సహాయ కార్యదర్శి గా, నీలం రాజేశ్వరి (ఎలక్ట్రానిక్ మీడియా 99)వైస్ చైర్మన్ గా, దృపతి రంజిత్ నాయుడు ( తెలంగాణ చరిత్ర) బొబ్బిలి రాకేష్ (ఆంధ్ర రేఖ ) కోశాధికారిగా, గుల్లా రాంబాబు ( తెలంగాణం ) ప్రచార కార్యదర్శిగా, మేకల ఉపేంద్ర ( తెలంగాణ పత్రిక) ప్రచార సహాయ కార్యదర్శిగా, యార్లగడ్డ మణికంఠ ( నవభారత్) గౌరవ అధ్యక్షులుగా, నూనె హనుమంతరావు ( ఫోర్ సైడ్స్) మహమ్మద్ అబ్దుల్ వసీం అక్రమ్ ( ప్రజా జ్యోతి ) సభ్యులుగా, ఎస్కె ఖాసీం,పరిటాల రాము,నడ్డి సాయి కుమార్, తంగేళ్ల ముడి శివకృష్ణ, పందూరి కిరణ్, డొక్కా గోపి, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కిడ్నీ రోగ బాధితులను పరిశీలించిన డిఎంహెచ్ఓ




### ఆహారపు అలవాట్లలో మార్పు అవసరం:భాస్కర్ నాయక్

### త్రాగు నీటినిలో ఎలాంటి లోపం లేదని వెల్లడి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** మండల పరిధి అనంతారం గ్రామంలో శుక్రవారం జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ నాయక్ పర్యటించారు.పర్యటనలో జిల్లా వైద్య అధికారి గ్రామంలోని కిడ్నీ సంబంధిత వ్యాధుల బారిన పడిన బాధితుల ఇళ్లకు వెళ్లి పరిశీలించారు. వారి ఆరోగ్య స్థితిగతులపై వాకబు చేశారు. దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధుల బారిన పడిన వారి వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధుల బారిన పడిన బాధితులు వారి ఆహారపు అలవాట్లు, జీవనశైలి విధానంలో మార్పులు అవసరమని తెలిపారు. త్రాగే నీటిలో గతంలో నిర్వహించిన పరీక్షల్లో లోపం లేదని తెలిసిందని, త్రాగే నీరు నీటి నమూనాల్లో త్రాగునీరు శాంపిల్స్ సాధారణంగానే ఉందని నిర్ధారణ అయిందన్నారు. త్రాగు నీటిలో ఏ విధమైనటువంటి క్లోరైడ్, ఫ్లోరైడ్, బాస్వార లోహాలు, లైతిమ్ గాని లేవని తేలిందన్నారు. అవసరమైతె మరోసారి నీటిని పరీక్షలకు పంపుతామని తెలిపారు. మండల పంచాయతీ శాఖను 10 రకాల నీటి నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపించాలని ఆదేశించారు. కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తుల రక్తపు నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించి నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపుతామని తెలిపారు. గ్రామస్తులు,కిడ్నీ వ్యాధి బాధితులు మద్యం, పాన్, గుట్కాలు జర్దాలను పూర్తిగా నిలిపివేయాలని, మెరుగైన జీవన అలవాట్లను పాటించాలని సూచించారు. గ్రామీణ వైద్యులు స్థాయికి మించి వైద్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్సీడీ డాక్టర్ మధు వరుణ్, మండల వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసరు రామకృష్ణ, ఏఎన్ఎం సావిత్రి, ఆశ ఝాన్సీ పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

### తెలంగాణ రాష్ట్ర ఇమేజ్‌ను పెంచడమే కేటీఆర్ చేసిన నేరమా.?

### బీఆర్ఎస్ పార్టీ దమ్మపేట మండల కార్యదర్శి దొడ్డా రమేష్



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-** ఫార్ములా- ఈ కార్ రేసింగ్‌లో అవకతవకలకు పాల్పడ్డారంటూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ప్రభుత్వం పెట్టిన కేసు అక్రమమని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి దొడ్డా రమేష్ ఒక ప్రకటనలో అన్నారు. కేటీఆర్ పై నమోదు చేసిన కేసు రాజకీయ కక్షలో భాగమేనని ఆయన విమర్శించారు.ఈ రకమైన కాంగ్రెస్ దుశ్చర్యలు బీఆర్ఎస్ పార్టీ నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవని, కేటీఆర్ అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి వణుకు పుడుతోందని, ప్రజాసమస్యలపై ఆయన సాగిస్తున్న పోరాటాలకు భయపడి కేసులతో వేదించాలని ప్రభుత్వం చేసిన కుట్ర అని, బీఆర్ఎస్ నేతలు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే తట్టుకోలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం దబాయింపు ధోరణితో విచారణల పేరిట అక్రమ కేసులు పెడుతుందని ఆయన ఆరోపించారు. రాష్ట్రం కోసం, రాష్ట్ర ఇమేజ్ పెంచడం కోసం కేటీఆర్ పని చేస్తే ఇవాళ వారి మీద అన్యాయంగా కేసు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస ఆనందం పొందుతోందని ఫార్ములా-ఈ కార్ రేసింగ్ పై అసెంబ్లీలో చర్చ పెడితే సమాధానం చెప్పేందుకు రెడీగా ఉన్నట్లు కేటీఆర్ స్పష్టం చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం పిరికిపంద చర్య అని ప్రభుత్వ దుర్మార్గ విధానాలకు, ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యలపై కేసీఆర్ సారధ్యంలో కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుతామని తెలియజేసారు. ప్రజాస్వామ్యవాదులంతా కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మాక్ అసెంబ్లీ కార్యక్రమం

**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని పార్కలగండి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్ హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ముఖ్యమంత్రిగా, మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా పాత్రలు పోషించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ రవి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే వారికి ప్రభుత్వ పాలన చట్టాల తయారీ చర్చలు మొదలైన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమంలో నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి మధు, శ్రీనివాసరావు, నాగేశ్వరావు, భద్రు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# రామవరం ప్రాంతంలో నీటి సమస్యను పరిష్కరించండి

### విజయగిరి శ్రీనివాస్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి ప్రాంతం రామవరంలో కాలనీ నివాసులు నీటి సరఫరా లేక ఇబ్బంది పడుతున్నారని సింగరేణి కాంగ్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ - సిఐటియు కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి టు ఇంక్లైన్ ఫిల్టర్ బెడ్ దగ్గర నుండి నేతాజీ గడ్డ , నాగయ్య గడ్డ , పంజాబ్ గడ్డ, 7 నెంబర్ బజార్ కాలనీలకు సింగరేణి నీటి సరఫరా చేస్తుంటుంది. కానీ గత వారం రోజులుగా నీటి సరఫరా లేక కాలనీ నివాసులు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రామవరం ప్రాంతం సివిల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్లను కలిసి మాట్లాడగా తెలిసిన విషయం మోటర్లు పనిచేయడం లేవని, వాటి స్థానంలో కొత్త మోటర్లను అమర్చే వరకు మరో పదిహేను రోజుల వరకు కూడా ఇబ్బందిగా ఉంటుందనేసి అన్నారు. కాలనీ నివాసులకు నీటి సరఫరా నిమిత్తం స్పేర్ మోటార్లను అమర్చి ఉంచాల్సింది పోయి కార్మిక కుటుంబాలు ఇబ్బంది పడేటట్టు యాజమాన్యం చూడడం ఇది సరైనది కాదని ఆయన పేర్కొన్నారు. యుద్ధ ప్రతిపాదికన కొత్త మోటార్లను అమర్చి కాలనీ వాసులకు నీటి సరఫరా ఇబ్బంది కలగకుండా చూడాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.

## సంతకాల ఉద్యమంలో కోల్డ్ టెస్టింగ్ ల్యాబ్ ఉద్యోగులు - సిఐటియు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కార్మికుల చిరకాలపు కోరిక నెరవేర్చాలని సిఐటియు తలపెట్టిన సంతకాల సేకరణలో పాల్గొన్న కోల్డ్ టెస్టింగ్ ల్యాబ్ ఉద్యోగులు పాల్గొన్నారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ - సిఐటియు కొత్తగూడెం బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు యాజమాన్యం కంపెనీ క్వార్టర్ ఇచ్చినందుకు దానిని ఇన్కమ్ కింద చూపిస్తూ 30% ఇన్కమ్ టాక్స్ (పెర్క్ అలవెన్సులు లపై) రికవరీ చేస్తుందని తెలిపారు. ప్రతి కార్మికుడు 35 40 సంవత్సరాలపాటు ఈ ట్యాక్స్ భరిస్తూ రిటైర్డ్ అవుతున్నాడు అలాంటి కార్మికుడికి అతని సర్వీసులో లక్షల రూపాయల వరకు టాక్స్ రూపేనా చెల్లిస్తున్నాడు అలాంటప్పుడు ఎవరు నివసిస్తున్న క్వార్టర్ వారికే సొంతం చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నదన్నారు. దీనిపై స్పందించిన కోల్ టెస్టింగ్ ల్యాబ్ ఉద్యోగులు సంతకాల సేకరణలో భాగస్వాములు అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాలలో కోల్బెల్టు ఎమ్మెల్యేలు సింగరేణి కార్మికుల సొంత ఇంటి పథకం కోసం చర్చించాలని కోరారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఏఐటిసి, ఐఎన్టి సి కార్మిక సంఘాలు ఈ పోరాటంలో కూడా కలిసి రావాలని గొంతు కలపాలని, కార్మికుల చిరకాలపు కోరిక నెరవేర్చుటలో ముందు భాగాన నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ , సత్యనారాయణ, మణి కరుణారావు, మల్లిఖార్జున్, బాబురావు, బిక్షపతి , శంకర్ బాబు, ధనలక్ష్మి , కనకదుర్గ, కుమార్ స్వామి, రాజేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)-** సింగరేణి కార్పొరేట్ ఏరియాలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు-2024 సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు శుక్రవారం సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యం లో కొత్తగూడెం పరిసర ప్రాంత మహిళలకు కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఆటల పోటీలను నిర్వహించారు.ఈ ఆటల పోటీలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన డి.హరిణి సత్యనారాయణ, జి.సునీతా వేంకటేశ్వర రెడ్డి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భముగా నిర్వహించిన పాసింగ్ ద బాల్, మ్యూజికల్ చైర్, బాంబ్ ఇన్ సిటి మొదలైన ఆటల పోటీలలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనటం ద్వారా ఆరోగ్యం కూడా మెరుగుపరచుకోవచ్చని తెలిపారు.క్రీడలలో గెలుపు ఓటములు రెండూ కూడా సమానం అని అందరూ కూడా ఈ ఆటల పోటీలలో ఉత్యాహంగా పాల్గొనాలని, ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఈనెల 23 వ తేదీన నిర్వహించే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బహుమతుల ప్రధానం జరుగునని తెలిపారు.ఈ కార్యక్రమములో డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ కే.వర ప్రసాద రావు, సేవా కో-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవా సెక్రెటరీ కే.సుజాత, సేవా సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

# కిరాణా షాపు లొ గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు

### షాపు యజమానిపై కేసు నమోదు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలొ కిరాణా షాపులపై జూలూరుపాడు ఎస్సై బాధావత్ రవి దాడి చేసి రూ 2500 ల విలువగల గుట్కా పాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.ఎస్సై రవి వివరాలను వెల్లడించారు. పాపకొల్లు క్రాస్ రోడ్డులో వెంకటేశ్వర కిరణా షాప్ నిర్వహిస్తున్న మిట్టపల్లి మణికంఠ తన కిరాణా షాపులో నిషేధిత సుమారు గుట్కా ప్యాకెట్ల నిలువ ఉంచాడన్నా సమాచారంతొ స్వాధీనం చేసుకున్నామని, ఇద్దరు సాక్షుల సమక్షంలో పంచనామా నిర్వహించి మణికంఠ అనే వ్యక్తిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేశామని జూలూరుపాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి పేర్కొన్నారు. అక్రమ వ్యాపారాలు,నిషేధిత గుట్కాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రవి హెచ్చరించారు.

# ఉచిత కుట్టుమిషన్ దరఖాస్తులు సమర్పించాల్సిన అవసరం లేదు

### జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కె సంజీవరావు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఇందిరమ్మ మహిళ శక్తి పథకం ద్వారా మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టుమిషన్ దరఖాస్తుల హార్డ్ కాపీలను ఈనెల 21వ తేదీ నుండి జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాల్సిన అవసరం లేదని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కె సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి ఈ విషయాన్ని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు గమనించాలని కోరారు.

# ఎమ్మెల్యే క్వార్టర్‌లో మడత జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి శాలువాతో గౌడ్‌ను సత్కరించిన ఎమ్మెల్యే కోరం





**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ఇలాంటి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ జన్మదిన వేడుకలు హైదరాబాద్ ఎమ్మెల్యే కోటర్స్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు ఘోరం కనకయ్య తన క్వార్టర్ లో మడత వెంకట్ గౌడ్ ను ఆహ్వానించి కేక్ కటింగ్ అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోరం కనకయ్య సతీమణి లక్ష్మి, మడత సతీమణి రమ, కుమార్తె హనీ, చిట్టిబాబు, ధనుంజయ్,నవీన్ తదితరులు ఉన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఏఎన్ఎంలు నిర్వహిస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద గత 11 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో వారి హక్కుల సాధన కోసం సమ్మె చేస్తున్నారు. అలాగే ఏఎన్ఎంలు వారి హక్కుల సాధన కోసం 48 గంటలపాటు దీక్ష చేపట్టారు వీరికి సంఘీభావం తెలపడానికి ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు యదళ్లపల్లి సావిత్రి, పి ఓ డబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి నూప సరోజినీ, టి యు సి ఐ జిల్లా నాయకులు ఎం రాజశేఖర్ లు హాజరై వారు నిర్వహిస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతుని సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరేషన్ చేయాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వాళ్ళందర్నీ రెగ్యులేషన్ చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని ,సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం పెట్టి కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యురేషన్ చేయాలని వారు డిమాండ్ చేశారు. సమగ్ర ఉద్యోగులు ఒంటరిగా లేరని వారు నిర్వహిస్తున్న ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాయని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు వెల్లువిరుస్తాయని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కాంట్రాక్టు ఉపాధ్యాయు దీక్షకు మద్దతు తెలిపిన ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు



**భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్) -** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమం పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయ ఉమ్మడి ఖమ్మం జిల్లా - భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ , ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బి.సక్రాంల ఆధ్వరంలో ఐటిడిఎ భద్రాచలం ఎదురుగా నిరవాధిక సమ్మెలో భాగంగా భద్రాచలం బ్రిడ్జి దగ్గర నుండి ర్యాలీగా బయలుదేరారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మార్కెట్ సెంటర్ లో "మానవహారం" నిర్వహించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి కాంట్రాక్టు ఉపాధ్యాయు చేపట్టిన ఐటిడిఎ ప్రాంగణం ఎదురుగా సమయ ప్రదేశాన్ని చేరుకొని నిరసన తెలిపారు. నిరసన సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు మద్దతుగా వివిధ సంఘాల వారు మద్దతు తెలియజేసారు. వారిలో ఆదివాసి జాతీయ అభ్యుదయ నాయకుడు చందా లింగయ్య, టిటిటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లావత లక్ష్మణ్ నాయక్, హతిరామ్,టి డబ్ల్యు టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. జి.రాములు నాయక్,జిల్లా అధ్యక్షులు కారం సర్వేశ్వరరావు , యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీమోహన్, కార్యదర్శి విజయ్, ఐ టి డి ఎ విభాగం బాలు, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్, తదితరులు పాల్గొని సమ్మెకు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పి శ్రీను, ఖమ్మం జిల్లా అధ్యక్షులు సక్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రవికుమార్, రాష్ట్ర నాయకులు శివనాయక్, మహిళా అధ్యక్షురాలు పాంచాలి కమల, జిల్లా రాష్ట్ర నాయకులు, వీరన్న, రూప్లా, వెంకటేష్, రాజేష్, రవి, బాబురావు, కేసీఆర్, సరేష్ ,హరిరాం ,రాందాస్, మంగీలాల్, నిర్మల ,సునీత, వెంకటరమణ, రాము, బుచ్చయ్య, లక్ష్మణ్, నరసింహారావు, రమేష్, కృష్ణమూర్తి, రమేష్ ,వీరన్న, జోహార్, బావుసింగ్ ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

### పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం.

### సింగరేణి ఎడ్యుకేషన్ సెక్రెటరీ శ్రీనివాస్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య( మేజర్‌న్యూస్)-** సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని, ఆ సంస్థ ఎడ్యుకేషన్ సెక్రటరీ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం సింగరేణి ఉమెన్స్ కళాశాలలో పనిచేస్తున్న కార్మికులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ నిర్వహిస్తున్న కళాశాలలో పాఠశాలలో గల వాష్ రూమ్లు, టాయిలెట్లు శుభ్రంగా ఉన్నాయంటే దానికి పారిశుధ్య కార్మికుల కారణమన్నారు. అలాంటివారికి కృతజ్ఞతలు చెప్పటమే కానీ ఎంత డబ్బు చెల్లించి సత్కరించాలనీ పేర్కొన్నారు. పారిశుద్ధ కార్మికుల సేవలను గుర్తించాల్సిందేనన్నారు దీన్ని దృష్టిలో ఉంచుకొని సింగరేణి పాఠశాలలో పనిచేస్తున్న సఫాయి కార్మికులకు సన్మానం చేయడం జరిగిందన్నారు. సింగరేణి విద్యాశాఖ కు బాధ్యతలు తీసుకున్నా అనంతరం తమ సంస్థలోని విద్యాలయా లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణ కూడా నేర్పుతున్నామన్నారు. తమ విద్యాసంస్థల పనిచేస్తున్న ప్రతి ఒక్కరు ఉత్సాహంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేస్తున్నారు. క్రింది స్థాయి ఉద్యోగులు చేస్తున్న పనులు కూడా అభినందించారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు ఇవ్వాలి

### కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలంతా అసెంబ్లీలో తీర్మానం చేయించాలి

### ఎస్ సిసి డబ్ల్యు యూ ,ఐ ఎఫ్ టియూ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) -** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలంతా అసెంబ్లీలో తీర్మానం చేయించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో శుక్రవారం ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం రీజియన్ అధ్యక్షులు మోత్కూరి మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన ప్రచార కార్యక్రమంలో కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు రాష్ట్ర నాయకులు యన్.సంజీవ్ లు మాట్లాడుతూ గతంలో 18 రోజులు సమ్మె చేసిన కాంట్రాక్ట్ కార్మికులకు తాము అధికారంలోకి వస్తే పర్మినెంట్ చేస్తామని వారి వేతనాలు పెంచుతామని కాంగ్రెస్ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న ఇంతవరకు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పై ఊసే ఎత్తడం లేదన్నారు. సింగరేణి కోల్డ్ బెల్ట్ ఎమ్మెల్యేలంతా జరుగుతున్న అసెంబ్లీలో తీర్మానం చేయించాలని హైపవర్ వేతనాలను అమలు చేయించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 30 వేలకు మంది పైగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెరగకపోవడంతో అర్థాలతో అలమటిస్తున్నారన్నారు. దేశంలో అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సమాన పనికి సమాన వేతనాన్ని కూడా అమలు చేసే పరిస్థితులు ఈ యజమాన్యం పాలకులు లేరన్నారు. సింగరేణిలో పర్మినెంట్ వారి సంఖ్య తగ్గి కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ వీరికి శ్రమకు తగ్గ వేతనం ఇచ్చే పరిస్థితిలో సింగరేణి యాజమాన్యం పాలకులు లేరని వారు తెలియజేశారు సింగరేణి లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ కూడా ఉన్నదన్న సంగతి గుర్తించాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల ఓట్లతో గెలిచిన సింగరేణి కోల్డ్ బెల్ట్ ఎమ్మెల్యేలు తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఒత్తిడి చేసి అసెంబ్లీలో తీర్మానం చేయించాలని హైపవర్ వేతనాలు ఇప్పించాలని వారి డిమాండ్స్ దే సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మణెమ్మ,నాగమ్మ,ఆదిలక్ష్మి, సరోజ,రాధ, శంకర్, సురేష్, రాజు,రామకృష్ణ, కృష్ణ రాజు రమణ, తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వృత్తి శిక్షణ తరగతులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) -** కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వృత్తి శిక్షణ తరగతులను కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవ సమితి అధ్యక్షురాలు జి. మధుర వాణి షాలెం రాజు శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ద్వారా ఈ ఉచిత వృత్తి శిక్షణ తరగతులకు హాజరై నిరుద్యోగ మహిళలు, గృహిణులు వారి కుటుంబాలకు ఆర్థిక లబ్ధిని చేకూర్చాలన్నారు. ఈ శిక్షణ తరగతులకు శ్రద్ధగా హాజరై నేర్చుకోవాలని ,ఇతరులకు నేర్పించాలన్నారు.నూతన వృత్తి శిక్షణ తరగతులను ప్రారంభించాలని సంబందిత అధికారులకు తెలియజేశారు.సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధిని శిక్షణను పొంది ఆర్థిక లబ్ధిని పొందవలసిందిగా సేవా సభ్యులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పద్మజా కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, సీనియర్ పిఓ. ఎం.మురళి, సింగరేణి సేవా కోఆర్డినేటర్ సిహెచ్. సాగర్, సింగరేణి సేవా సెక్రటరీ వై.అనిత, శిక్షణ తరగతులు ఇచ్చు ఫ్యాకల్టీ,ఇతర సేవ సభ్యులు పాల్గొన్నారు.?

# "రైతుల కోసం" నాడు రాజశేఖర్ రెడ్డి, నేడు రేవంత్ రెడ్డి

– కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్

– తాళ్లపెంట లిఫ్ట్ ద్వారా యాసంగి పంటకు నీరు విడుదల

-లిఫ్ట్ ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులు తీసుకోవాలి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...





రాష్ట్రంలో రైతుల కోసం పాటుపడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని నాడు రాజశేఖర్ రెడ్డి రైతుల కోసం పనిచేస్తే నేడు రేవంత్ రెడ్డి రైతుల అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలం కరాలపాడు గ్రామంలో తాళ్లపంట ఎత్తిపోతల పథకం ద్వారా యాసంగి పంటకు నీటిని విడుదల చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మట్టా దయానంద్ హాజరయ్యారు. ఎత్తిపోతల ప్రాజెక్టుని పరిశీలించారు. కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ లిఫ్ట్ ని స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా కరాలపాడు కాంగ్రెస్ నాయకులు ఆళ్ల నరేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో దయానంద్ మాట్లాడుతూ... రైతుల కోసం పనిచేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో విద్య, వైద్య, వ్యవసాయలకే ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. గతంలో లిఫ్ట్ కి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్లు దొంగిలించబడ్డాయని లిఫ్ట్ మనందరిదని లిఫ్ట్ కి సంబంధించిన పరికరాలను జాగ్రత్తగా కాపాడుకోవడంలో రైతులు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. మరల దొంగతనాలు జరగకుండా మన లిఫ్ట్ ని కాపాడుకోవాలని సూచించారు. రైతే దేశానికి వెన్నుముకని రైతు బాగుంటేనే దేశం, సమాజం బాగుంటుందని తెలిపారు. ఎన్ని కష్టాలు ఎదురైనా రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి పనిచేస్తుందని తెలిపారు. 500 రూపాయల బోనస్ తో రైతులు చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. తాళ్లపంట ఎత్తిపోతల ప్రాజెక్టు కింద తాళ్లపెంట, కరాలపాడు, ఎర్ర బంజర గ్రామాల్లో 1500 ఎకరాల ఆయకట్టు ఉందని డిఈఈ రామారావు తెలిపారు. ఎమ్మెల్యే రాగమయి, కాంగ్రెస్ నేత దయానంద్ చొరవతో రూ. 22.6 లక్షలు నిధులతో కొత్త ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసి నీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మట్టా దయానంద్ కు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజకు సాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వ రరావు, కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, రాజ బోయిన కోటేశ్వరావు, పసు మర్తి విశ్వనాథ్, బాపిరెడ్డి, ఆళ్ల వెంకటేశ్వరరావు, జినుగు అరుణ్ కుమార్, సాతునూరి శ్రీనివాసరావు, మామిళ్ళ సత్యనారాయణ, నారా రత్నం రెడ్డి, ఐలూరి కృష్ణారెడ్డి, కొలికి పోగు యాదాద్రి, ఓపిరెడ్డి నర్సిరెడ్డి, కనికంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు స్వయం ఉపాధితో ప్రోత్సాహం..

-మహిళలు ఆర్థిక స్వేచ్ఛనుకలిగి ఉండాలి-అదనపు కలెక్టర్ శ్రీజ

సింగరేణి సూర్య మేజర్ న్యూస్




సింగరేణి(కారేపల్లి డిసెంబర్20)మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కోసం స్వయం ఉపాధి పథకాలతో ప్రోత్సహిస్తున్నట్లు ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు.కారేపల్లి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల మహిళ సమాఖ్య సమావేశానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతులకు, మహిళలకు స్వయం ఉపాధిలో ప్రోత్సాహం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.తక్కువ కాల వ్యవధిలో స్వయం ఉపాధి చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి బ్యాంకుల ద్వారా అందించే రుణాలు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం అవుతాం న్నారు .రుణాలు తీసుకొని చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకొని ఆర్థికంగా మహిళలు స్థిరపడుతున్నారని అన్నారు. మహిళా సంఘాలకు విద్యా ర్థులకు రెండు జతల యూనిఫామ్ లు కుట్టించే బాధ్యత అప్పగించామన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను కూడా మహిళా సంఘాలకు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మండల తహసిల్దార్ సంపత్ కుమార్,ఎంపీడీవో సురేందర్, ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్,ఐకెపి ఏపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు,సీసీలు తుమ్మలపల్లి అనిల్,పగడాల పుష్ప, గౌసియా బేగం,వెంకన్న,విజయ లక్ష్మి, మండల సమైక్య అధ్యక్ష,కార్యదర్శులు ఇర్ప సుహాసిని,జిగట లక్ష్మి,కోశాధికారి ఎం.శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఆటలకు ఎంపికైన వేములకొండ చరణ్

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..



సిఎం కప్పు పోటీలో చరణ్ గౌడ్ కి గోల్డ్ మెడల్ సాధించి హౌరా అనిపించాడు.మండలంలోని పెద్దమునగాల గ్రామానికి చెందిన సీపీఐ పార్టీ మండల కార్యదర్శి వేములకొండ.రమేష్ కుమారుడు చరణ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన సిఎం కప్పు ఆటల పోటీలో గ్రామ స్థాయిలో నిర్వహించిన గేమ్స్ ,స్పోర్ట్స్ లలో ప్రదమ స్థానంలో నిలిచి మండల స్థాయి ఎంపికైనాడు.చరణ్ చదువుతోపాటు ఆటలలో కూడా రానిచటం సంతోషంగా ఉందని పలువురు అభినందనలు తెలిపారు.మండల స్థాయిలో నిర్వహించిన ఆటలలో తలపడి ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి లో నిర్వహించే ఆటల పోటీలు ఎంపికైనాడు.ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన అథ్లెటిక్స్ త్రైయాతిలిన్ అండర్ 14 విభాగంలో (పరుగుపందెంలో) 60మీటర్స్,600మీటర్స్,లాంగ్ జంప్ పోటీలో పాల్గొన్న చరణ్ ప్రత్యర్థులపై పోటీలో తలపడి మొదటి బహుమతులు సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపీకైనాడు.కిడ్స్ జావిలిన్ లో ద్వితీయ బహుమతితో పాటు సిల్వర్ మెడల్ అందుకున్నాడు.అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయి లో జరిగే ఆటల పోటీల లో ఎంపీక కావడం పట్ల పలువురు అభినందించారు.జిల్ విద్యాధికారి శర్మ, డిఎస్ఓ సునీల్ రెడ్డి,కొచ్ గౌస్,అసోసియేషన్ కార్యదర్శి షఫీ,సింగరాయిపాలెం పీ ఈటి వేంకటేశ్వర్లు,వివిధ పార్టీలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు ,స్కూల్ ఉపాధ్యాయులు అభినందించారు. ఉన్నత చదువుల తోపాటు,రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ఆటలలో ప్రథమ స్థానం సాధించి బహుమతులు అందుకోవటమే కాక దేశ లెవల్ నిర్వహించే ఆటలలో ఎంపిక కావాలని నీ స్ఫూర్తి పది మందికి ఆదర్శం కావాలని ఆకాంక్షించారు.

## గిద్దెవారిగూడెంలో అయ్యప్ప స్వాముల ఇరుముడిలో.. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి డిసెంబర్20) మండలం గిద్దవారిగూడెంలో ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం మంద్రు పుల్లయ్య గురుస్వామి,కేలోత్ రవి గురు స్వామిల సమక్షంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని స్వాములందరకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నలభై రోజులు కఠినదీక్షతో ఏకభుక్తంతో కటిక నేలపై పడుకుని, పాదరక్షలు లేకుండా తమ వృత్తి ధర్మాన్ని మరువకుండా ఉండి శబరిమలై యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా అందరికీ,అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేగల ఉపేందర్,బొబ్బలు ఉపేందర్,గోపికృష్ణ గురు స్వామి,దేగల కృష్ణ గద్దమీది లింగయ్య, కన్నబోయిన ఉపేందర్ రామారావు శేఖర్ వెంకటేష్,రాము నవీన్ వినోద్ రాజేష్ గణేష్ లోకేష్ ఆదినారాయణ నవీన్ కృష్ణమూర్తి నగేష్ రాము అయ్యప్ప స్వాముల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ డిప్లొమో ఫలితాలలో నూరు శాతం ఉత్తీర్ణతతో విజయ దుంధుబి మ్రోగించిన దరిపల్లి కళాశాల

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



శుక్రవారం విడుదల చేసిన పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ డిప్లొమో ఫలితాలలో దరిపల్లి అనంతరాములు కళాశాల డిప్లొమ విద్యార్థిని విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినారు.సి.ఎస్.సి బ్రాంచ్ నందు పి.స్పందన, మైనింగ్ బ్రాంచ్ నందు షేక్ అమీర్ పాషా, సివిల్ బ్రాంచ్ నందు హీనా హర్షద్, డిప్లమో మొదటి సంవత్సరం ఇంటర్నల్ ఎగ్జామినేషన్ లో మహమ్మద్ బురానిద్దీన్ కళాశాల నుంచి మొదటి వరుసలో నిలిచారు.డిప్లొమలో జాయిన్ అయిన సామాన్య విద్యార్థిని విద్యార్థులకు నూరు శాతం ఉత్తమ ఫలితాలు సాధించినందుకు కళాశాల అధినేత , ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ హర్షం వ్యక్తం చేస్తూ ఈ ఘనత సాధించిన డిప్లొమ విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు, కళాశాల అకాడమిక్ ఇంచార్జ్, బోధన, బోధనేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణిలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి డిసెంబర్20)మండల కేంద్రంలోని పార్లమెంటులో అంబేద్కర్ పై కేంద్రహోం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సింగరేణిలో శుక్రవారం అమిత్ దిష్టిబొమ్మను దహనం చేశారు.మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ..అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్య చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.అమిత్ షాపై ఎస్సీ ఎస్టీ కేసుని పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు సోమందల రాములు,నాయకులు మైప పిరయ్య,తలారి చంద్ర ప్రకాష్,పప్పుల నిర్మల,పొక్కిలి యుగంధర్,సోమందుల నాగరాజు తొగరు పోతయ్య,సోమందుల వెంకటేశ్వర్లు,గుంజా రత్తయ్య,నందనూరి సురేష్,తడికమల్ల వెంకయ్య, యేసు,కందుల ప్రసాద్,కేవీపీఎస్ నాయకులు తలారి దేవప్రకాష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆదెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను అవమానించడం దేశద్రోహమే

## -అవమానించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి,-మాజీ సర్పంచ్ పెంటమళ్ళ పుల్లమ్మ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



అందరి హక్కులను భారత రాజ్యాంగంలో పొందుపరిచిన మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమాని ంచడం బిజెపి అహంకార ధోరణికి పరాకాష్ట అని మండలం కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కోనాయిగూడెం మాజీ సర్పంచ్. పెంటమళ్ళ.పుల్లమ్మ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడ ుతూ... కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాతపై అను చిత వ్యాఖ్యలు చేయటం దురదృష్టక రమన్నారు. బాబాసాహెబ్ అం బేద్కర్ ని అవమానించిన తీరుపై పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న క్రమంలో కొందరు బిజెపి ఎంపీలు పార్లమెంటు భవనంలోకి రాహుల్ గాంధీని రానివ్వకుండా బెదిరింపులకు పాల్పడటం మంచిదేనా అని ప్రశ్నించారు.బిజెపి ఎంపీలు రౌడీలుగా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదని,ఇది ప్రజాస్వామ్యానికే చీకటి రోజు అని అభిప్రాయపడ్డారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కీర్తి ప్రతిష్టలు కాపాడడం కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎలాంటి ఎన్ని అవమానాలు వచ్చిన భరించటానికి రాహుల్ గాంధీ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు తురక పాపయ్య కొచ్చర్ల శ్రీనివాసరావు వడ్లమూడి నరసయ్య,మేకల వెంకటేశ్వర్లు,పాకనాటి కన్నారెడ్డి,పి మాధవి, పాకనాటి సంగీత,క ొమ్మినేని విజయబాబు,ఆనం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఇలాంటి వ్యాఖ్యలను దేశం మరిచిపోదు, సహించదని, వెంటనే బేషరతుగా దేశ ప్రజలందరికీ అమిత్ షా క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. అంబేద్కర్ గారిని అవమానించిన తీరుపై పార్లమెంట్ ఆవరణంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు శాంతియుత మార్గంలో నిరసన తెలుపుతున్న క్రమంలో కొందరు బిజెపి ఎంపీలు పార్లమెంట్ భవనంలోకి రాహుల్ గాంధీ గారిని రానివ్వకుండా, భౌతిక దాడి చేయడం, బెదిరింపులకు పాల్పడడం మంచి పద్ధతే నా..? అని ప్రశ్నిం చారు. ఇది ముమ్మాటికి సహించని చర్య అని, బిజెపి ఎంపీలు రౌడీలు మాదిరిగా ప్రవర్తించడం మంచి పద్దతి కాదని, ఇది ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ గారి కీర్తి ప్రతిష్టలు కాపాడడం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇలాంటి ఎన్ని అవమానాలు అయినా భరించడానికి రాహుల్ గాంధీ గారు సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తురక పాపయ్య, కొచ్చర్ల శ్రీనివాసరావు, వడ్లమూడి నరసయ్య,మేకల వెంకటేశ్వర్లు ,పాకనాటి కన్నారెడ్డి,పి మాధవి, పాకనాటి సంగీత, కొమ్మినేని విజయబాబు, ఆనం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# రాజకీయ నాయకులు మాటలను అసహించుకుంటున్నారు

## -జనం కోసమే పని చేస్తా... జనం మధ్యనే ఉంటా
## -ఎన్నికల వరకే రాజకీయాలు...ఆ తరువాత సేవే
## -పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రస్తుత రాజకీయ నాయకుల మాటలను ప్రజలు అసహించుకుం టున్నారని... పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు.మండలం లోని వివిధ గ్రామాలలో శుక్రవారం పర్యటించారు. అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .ఎన్నికల వరకే రాజకీయాలు అని...అ తరువాత ప్రజలకు సేవ చేయటమే నా అభిమతం అన్నారు. రాజకీయాలు అనేది ఒక పార్టు మాత్రమేనని పేర్కొన్నారు.కానీ య్యూమన్ రిలేషన్స్... పర్సనల్స్ రిలేషన్స్ దెబ్బతినకూడదని అన్నారు. కానీ ప్రస్తుతం రాజకీయ నాయ కుల మాటలు బాదేస్తుందని అన్నారు. ఇప్పటి వరకు నేను ఎవరిని, కించపరిచే విధంగా మాట్లాడలేదని అన్నారు. జనం కోసమే పని చేస్తానని... జనం మధ్యనే ఉంటానని పేర్కొన్నారు. ఎన్నికలలో ప్రజలు ఓట్ల కోసం డబ్బులు తీసుకోకుండా... అందుబాటులో ఉంటూ పని చేసే వారిని ఎన్నుకోవాలని అన్నారు. నా సొంత పైసలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. 2009లోనే 80 లక్షలతో నియో జకవర్గ అభివృద్ధి కోసం ఖర్చు చేసినట్లు తెలిపారు.ఈ ప్రాంతం వాడిని కాబట్టి... ఓడిన నా ప్రాంత అభివృద్ధికి పాటుపడుతున్నానని అన్నారు .అనంతరం పలు కుటుంబాలను పరామర్శించారు.ఈ కార్య్ర కమంలో డిసిఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం బ్రహ్మయ్య, వెన్నబోయిన శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ,మరికంటి రేణుబాబు,ప్రవీణ్, చెరువు నరసింహారావు, శీలం వెంకటలక్ష్మి,కొండ కనక ప్రసాద్,మాదాసు ఆదం, నేరెళ్ల నరసింహారావు, ఎర్రకోటి,తెల్లగొర్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది..

## -బీఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ..వి జగన్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి డిసెంబర20)మండలం బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల జడ్పిటిసి వాంకుడోత్ జగన్ మాట్లాడుతూ..ఎన్నికల్లో ప్రజలకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చలేక ప్రజల్లో వస్తున్న ఆగ్రహాన్ని పక్క దారి పట్టించేందుకు తెరలేపారని ఇందులో భాగంగానే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ పై అక్రమ కేసులకు పెట్టారని సింగరేణి మండలం మాజీ జడ్పీటీసీ వాంకోడోత్ జగన్ నాయక్.జడల వెంకటేశ్వర్లు జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే గౌసుద్దీన్.గూగులోత్ జుంకీలాల్.సోమందుల నాగరాజు.రాజు,బానోత్ రాజేష్,రామారావు,దరావత్ వికాస్,భూక్యా మధు. పొడుగు హరీష్,తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా శుక్రవారం మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్ గారు మాట్లాడుతూ..రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఆటవిక పాలన సాగిస్తుందని ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయలేక ప్రతిపక్ష పార్టీల నేతలపై తప్పుడు కేసులు బనాయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.ప్రజల్లో కేటీఆర్కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారంతో అయన వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని విజ్ఞులైన తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోబోరని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.వెంటనే ఆయనతో పాటు బిఆర్ఎస్ నేతలపై పెట్టిన తప్పుడు కేసులు విరమించుకుని ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు..లేదంటే తెలంగాణ రాష్ట్రంలో మరో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతుందని ఈ నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పార్టీ నేతలు కార్యకర్తలు విశ్రమించబోరనీ జగన్ నాయక్ స్పష్టం చేశారు.ప్రజాస్వామ్య వాదులు ఇటువంటి అప్రజాస్వామిక విధానాలను ఖండించాలని విజ్ఞప్తి చేశారు.ఏదో కేటీఆర్ని కేసులో ఇరికించి సంబర పడుతున్నామో కానీ న్యాయస్థానంలో నీకు మొట్టికాయలు వెలిసిందని తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# విద్యాశాఖ సమగ్ర శిక్షలో విధులు నిర్వర్తిస్తున్నటువంటి కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి

## -వారికి సమాన వేతనం కల్పించాలి.జిల్లా ప్రదాన కార్యదర్శి రాకేష్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్20)విద్యాశాఖ సమగ్ర శిక్షలో విధులు నిర్వర్తిస్తున్నటువంటి కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని వారికి సమాన వేతనం కల్పించాలని తదితర డిమాండ్స్ గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ సమగ్ర శిక్షణ ఉద్యోగాలు సంఘం నిర్వహిస్తున్న ధర్నాకు ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా కమిటీ తరఫున వారికి సంఘీభావం తెలియజేస్తున్నట్టుగా వారు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...విద్యాశాఖలో అంకితభావంతో పనిచేసినటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులు కనీస ఉద్యోగ భద్రత లేకుండా సమాన వేతనం లేకుండా ఎన్నో రకాల సమస్యల తోటి ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నా కూడా ఈ ప్రభుత్వానికి అర్థం కావడం లేదా అని ప్రభుత్వంపై ఆవేదన వ్యక్తం చేశారు.విద్య రంగంలో సమగ్ర శిక్ష కీలకపాత్ర పోషిస్తుంది. అంతేగ ాకుండా సమగ్ర శిక్షలు పనిచేసినటువంటి ఉద్యోగులను రోస్టర్, మెరిట్,ం ూల్ ఆఫ్ రిజర్వేషన్ల ద్వారా వ్రాత పరీక్ష చే ఎంపిక కనబరిచినవారిని కలెక్టర్ గారి కమిటీ ద్వారా ఆయా స్థానాలలోకి తీసుకోవడం జరుగుతుంది.అయినా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20000 మంది ఉద్యోగులు పాఠశాల మెరిట్ కోసం కృషి చేస్తున్నారు.అటువంటి ఉద్యోగులను తమకున్న అనుభవం దృష్ట్యా వారిని ఇప్పటికైనా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు రెగ్యులరైజ్ చేయకపోవడం కనీస వేతనం మరియు కల్పించకపోవడం బాధాకరమైన విషయం అన్నారు.ఈ విషయమై వారు గత కొన్ని రోజుల నుండి నిరసన కార్యక్రమాలను చేస్తూ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు..వారి ఆర్థిక వెనకబాటును మరియు స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేసారు.

# 40వ డివిజన్ కార్పొరేటర్ భర్త దాదే సతీష్ పై వచ్చిన ఆరోపణలు

## - ఖండించిన డివిజన్ ప్రజలు

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



డిసెంబర్ 20 ఖమ్మం : స్థానిక 40వ డివిజన్ లో ఉన్న కమ్యూనిటీ హాల్ ను 2005 లో కీర్తిశేషులు (పెద్దమాల) దాదే భాస్కర్ రావు మాజీ కౌన్సిలర్ సహకారంతో కొంతమంది ఒక యూనిట్ గా ఉండి అప్పుడున్న పెద్దలు తలా కొద్దిగా చందాలు వేసుకుని చెత్త కుప్పం గా ఉన్న స్థలాన్ని బాగు చేసి భవనం నిర్మించారని దానికి అంబేద్కర్ మాల సంఘం భవన్ అనే పేరు పెట్టారని అయితే ఇటీవలే కొన్ని రోజులగా స్థానిక కార్పొరేటర్ భర్త దాదే సతీష్ పై ఆరోపణలు వస్తున్నాయని వాటిలో ఏది నిజం కాదని 40వ డివిజన్ ప్రజలు ఖండించారు ఈ కమ్యూనిటీ హాలు ఎవరికి వ్యక్తిగతం కాదని అందరిదని దీనికి ఆక్రమించుకున్నది కాదని దీంట్లో ఫంక్షన్లు బోనాలు ముత్యాలములు కుల సంఘం మీటింగ్ లు కులంకు సంబంధించిన పంచాయతీలు పెట్టుకుంటూ వస్తున్నామని డివిజన్ ప్రజలు వాపోయారు కొంతమంది అల్లరి ముక్కలు రాత్రి సమయంలో అడ్డాగా మార్చుకుని గంజాయి మందు తాగి అరుపులు గోలలు కేకలు వీళ్ళలు వేస్తూ చుట్టుపక్కల ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నారని వారి నుండి రక్షిణ కావాలని డివిజన్ ప్రజలు కొంతమంది కోరారు కాంపౌండ్ వాల్ సరిగా లేకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని గ్రహించి స్థానిక కార్పొరేటర్ భర్త దాదే సతీష్ ప్రహరీ గోడ హైట్ లేపి గేటు పెట్టి సెక్యూరిటీ సతీష్ ఇస్తున్నారని పేర్కొన్నారు. డివిజన్ లో కొంతమంది రాజకీయ నాయకులు వ్యక్తులు 40వ డివిజన్ లో సతీష్ కు ఉన్న మంచి పేరును పోగొడతానికి కమ్యూనిటీ స్థలాన్ని ఆక్రమించుకున్నారని తప్పుడు ఆరోపణలు తీసుకొస్తున్నారని దీనిని మేము పూర్తిగా ఖండిస్తున్నామని డివిజన్ ప్రజలు కొంతమంది అన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన 46 వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ సమక్షంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో జాయిన్ అయినారు.వీరితో పాటు ఖమ్మం నగర బి.ఆర్.ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షులు తొగరు భాస్కర్, సహాయ కార్యదర్శి తొగరు రమేష్,నగర ముస్లిం మైనారిటీ కార్యదర్శి షేక్ గౌస్ పాషాలు చేరారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న ని పార్టీవ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించినారు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ,46వ డివిజన్ పరిధిలోని డివిజన్ అభివృద్ధితోపాటు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన 46వ డివిజన్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రుణపడి ఉంటదని డివిజన్ అభివృద్ధికి మా వంతుగా కృషి చేస్తామని తెలిపారు .ఈ సందర్భంగా 46 వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 46వ డివిజన్ సారథి నగర్ నందు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం 46వ డివిజన్ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చినందుకు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి ప్రజా సంక్షేమాలకు ఆకర్షితురాలినై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నాయకత్వంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ తో కలిసి సంజీవరెడ్డి భవన్ నందు కాంగ్రెస్ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,46 వ డివిజన్ అధ్యక్షులు షేక్ రజి భాయ్, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కోసూరి రమేష్ గౌడ్,వాలబోయిన వేంకటేశ్వర్లు 46 వ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్ జాత పోస్టర్ ఆవిష్కరణ

**-ఫిబ్రవరి బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం 18 వేల రూపాయల ఫిక్స్ వేతనాన్ని నిర్ణయించాలి**

**-శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పిన్నింటి రమ్య డిమాండ్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** డిసెంబర్ 20 ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 26న బస్సు జాతాను జయప్రదం చేయండి ఉద్యోగ భద్రత కల్పిస్తూ పని భారం తగ్గించాలి నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి పోరాడి సాధించుకున్న పాత కార్మిక చట్టాలనే కొనసాగించాలిశ్రామిక మహిళా జిల్లా కన్వీనర్. పిన్నింటి రమ్య పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశాలకు సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన 18వేల రూపాయల ఫిక్స్ వేతనం పని భద్రత హామీలను అమలు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో డిసెంబర్ 15 నుండి 31 వరకు జరిగే రాష్ట్ర వ్యాప్త బస్సు జాతాను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈకార్యక్రమంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పిన్నింటి రమ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 28వేల మంది ఆశా వర్కర్లు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఆరోగ్య వారధిలా పనిచేస్తున్నారన్నారు వీరు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సూచనలు సలహాలు ఇస్తూ గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. వీరికి ప్రభుత్వం వేతనాలు ఇవ్వకుండా పారితోషికాల పేరిట వీరి శ్రమను కారు చౌకగా దోపిడీ చేస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఆరోగ్య వ్యవస్థకు మూల స్తంభాలుగా పనిచేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వీరికి ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు చెల్లిస్తూ పని భద్రత కల్పించాలని ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అధికారుల వేధింపులు అరికట్టాలని సమాజంలో గౌరవప్రదమైన జీవితం జీవించడానికి ఆశలకు అన్ని రకాలుగా మౌలిక సదుపాయాలు కల్పించాలని తదితర సమస్యలను పరిష్కారం కోసం ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్సు జాత ఈనెల 26వ తారీఖున జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో కోరడం జరిగింది.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు హవేలి నాయకులు గాలి వేంకటాద్రి, వేదగిరి మురహరి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మి, విజయలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మనమంతా కలిసి కృషి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -టీచర్స్ మీటింగ్‌కు తల్లిదండ్రులు హాజరు కావాలి**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రం సింగిరెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మనమంతా కలిసి కృషి చేయాలని తెలిపారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అద్భుతంగా జరుపుతున్నందుకు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.పాఠశాలల్లో పిల్లల కోసం పనిచేయడంలో వచ్చే సంతృప్తి దేనిలో రాదని తెలిపారు.పిల్లలు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని,పాఠశాలకు విద్యార్థులు రాని పక్షంలో వెంటనే ఫాలో అప్ చేయాలని అన్నారు. పిల్లలకు పాఠ్యాంశాలు, అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులలో కూడా మార్పులు చేస్తున్నామని అన్నారు.పిల్లలు ఎదిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితం సాధించేందుకు అవసరమైన అన్ని రకాల సహకారాలు అందించాలని,జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆంగ్ల భాష పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, కెరియర్ గైడెన్స్,ఎక్స్పోజర్ విజిట్స్ చాలా అవసరమని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులకు ధీటుగా మన పిల్లలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.టీచర్స్ మీటింగ్ లకు తల్లిదండ్రులు కలిసి హాజరు కావాలని కలెక్టర్ కోరారు.పిల్లలపై శ్రద్ధ వహిస్తూ టీచర్లను తల్లిదండ్రులు ప్రశ్నించాలని, ఉపాధ్యాయులతో పాటు ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా కొంత బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ ఎంపీడీవో ఎర్రయ్య తాసిల్దార్ మాణిక్యరావు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హర్యానా మాజీ సీఎం ఓం ప్రకాశ్ చౌతాలా మృతి పట్ల మాజీ ఎంపీ నామ విచారం

**-రైతుల పక్షపాతి మాజీ సీఎం ఓం ప్రకాశ్ చౌతాలా - మాజీ ఎంపీ నామ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** భారత 6వ ఉప ప్రధాని చౌదరి దేవి లాల్ కుమారుడు ఇండియన్ నేషనల్ లోక్ దళ్ అధ్యక్షుడు, హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా మృతిపట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం గురుగ్రామ్‌లో ఓం ప్రకాష్ చౌతాలా గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆయన తన జీవింతాంతం రాష్ట్రానికి, ప్రజలకు సేవ చేశారు వారి మరణం తీరని లోటు అని అన్నారు. ఓం ప్రకాశ్ చౌతాలా మంచి వ్యక్తి అని 1989 నుండి 2005 వరకు హర్యానాకు ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని నామ గుర్తు చేసుకుంటూ ఆయన రైతుల పక్షపాతి అన్నారు. 15వ లోక్ సభ లో నామ టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఉన్న సమయాన పలుమార్లు వారి తండ్రి చౌదరి దేవి లాల్ జయంతి వేడుకుల్లో పాల్గొనడం జరిగిందని, ఆ సభల్లో రైతులు భారీగా పాల్గొనే వారని నామ పేర్కొన్నారు. వారి కుటుంబం నుండి దాదాపు మూడు తరాల వారు ప్రజాసేవలో నే వున్నారని ఇప్పుడు నాల్గో తరం ఓం ప్రకాష్ చౌతాలా మనవడు, దుష్యంత్ చౌతాలా, జననాయక్ జనతా పార్టీ నాయకుడు, హర్యానా ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. ఓం ప్రకాశ్ చౌతాలా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు

# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈవిఎం గోడౌన్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఉన్న బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లు భద్రపరిచిన గదులను, మొదటి అంతస్తులో భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో గదులకు ఉన్న సీల్ ను చూసి ఓపెన్ చేసి పరిశీలించారు. అనంతరం అందరి సమక్షంలో తిరిగి సీల్ వేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవిఎం గదులలో ఎక్సాస్ట్ ఫ్యాన్ ఉన్న ప్రదేశంలో బయటి వైపు మెస్ జాలి ఏర్పాటు చేయాలని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల్లో చెత్త చేరకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సి.పి.ఎం. పార్టీ ప్రతినిధి ప్రభాకర్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి కె. ఉమా శంకర్, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి హుస్సేన్,అధికారులు, తదితరులు ఉన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు**
**-డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్**
**-సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఈరోజు ఖమ్మం నగర కేంద్రంలోని నూతన కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు 10 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెకు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతును తెలియజేసింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ లో మాట్లాడుతూ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పేస్కేల్ ఇవ్వాలని కోరుతూ ఉద్యోగులు గత పది రోజులుగా సమ్మె చేస్తున్నారు వారికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కమిటీలు సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు. గత 18 సంవత్సరాలుగా 19600 మంది ఉద్యోగులు పనిచేస్తున్నప్పటికీ వారిని రెగ్యులైజ్ చేయకపోవడం కాంగ్రెస్ మేనిఫెస్టోలో వారిని రెగ్యులైజ్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు 18 ఏళ్లుగా వారు తక్కువ జీతాలకు పని చేస్తున్నారు కాబట్టి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనం పెంచాలని అన్నారు. జిల్లాస్థాయిలో ఏపీవో సిస్టం అనలిస్టు టెక్నికల్ పర్సనల్ ఆపరేటర్లు డి ఎం ఎం టి మెసెంజర్లు అదేవిధంగా మండల స్థాయిలో ఎమ్మెల్యే కోఆర్డినేటర్లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో సీఆర్పీలుగా పాఠశాల స్థాయిలో ఎన్నో ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని అదేవిధంగా ప్రభుత్వమే ప్రైవేటు వ్యవస్థ లాగా ఉద్యోగుల శ్రమను దోపిడీ చేయడం సిగ్గుచేటని వారికి ఆరోగ్య కార్డులో మహిళలకు ప్రసూతి నెల పలు జీవిత బీమాలు ఇవ్వాలని అన్నారు వీటన్నింటిని సమస్యల పైన ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోకపోవడంతో వారు నిరోధిక సమ్మెకు దిగి ఆందోళన చేస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వ స్పందించకపోవడం చాలా దుర్మార్గమని వారు అన్నారు ఇప్పటికైనా టిఆర్ఎస్ ప్రభుత్వం వలే కాకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి వారు కోరుకుంటున్న అటువంటి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి కేజీబీవీ విద్యాసంస్థల్లో పాఠశాలలో చదువకునే విద్యార్థులకు చదువు అందేలా చూడాలని వారు తెలియజేశారు లేని పక్షంలో వారికి అండగా ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఉంటూ పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణ ఎస్ఎఫ్ఐ నాయకులు మనోజ్, త్రినాథ్ ,ఉదయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెూం మంత్రి అమిత్‌షాను భర్తరఫ్ చేయాలి

**-అఖిలపక్ష పార్టీల డిమాండ్ ,22న మండల, పట్టణ, జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలకు పిలుపు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాను భర్తరఫ్ చేయాలని, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, సిపిఐ (ఎం.ఎల్.) మాస్‌లైన్ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక శుక్రవారం నాడు సుందరయ్య భవనం నందు జరిగిన అఖిలపక్ష పార్టీల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ (ఎం.ఎల్.)మాస్‌లైన్ జిల్లా నాయకులు సి.వై.పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎం.డి. హుస్సేన్‌లు పాల్గొని మాట్లాడుతూ, హెూం మంత్రి అమిత్‌షా తక్షణమే రాజీనామా చేయాలని, యిది అంబేద్కర్‌కి మాత్రమే జరిగిన అవమానం కాదని, భారత రాజ్యాంగాన్ని అవమానించడమని వారు అన్నారు. భారత రాజ్యాంగంపై బిజెపి చేస్తున్న దాడికి వ్యతిరేకంగా ప్రజల నుండి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో అమిత్‌షా ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. అమిత్‌షాకు భారత రాజ్యాంగం పట్ల గౌరవం లేదని మరోసారి రుజువైందని అన్నారు. అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన




వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎం.ఎల్.)మాస్‌లైన్, కాంగ్రెస్, ఇతర వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు, ప్రజాతంత్రవాదులు మండల, పట్టణ కేంద్రాల్లో 22న నిరసన కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శింగు నర్సింహారావు, సిపిఐ జిల్లా నాయకులు మేకల శ్రీనివాసరావు, సిపిఐ (ఎం.ఎల్.)మాస్‌లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఆవుల అశోక్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం, యర్రా శ్రీనివాసరావు, జిల్లా కమిటి సభ్యులు ఎస్.నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కలక్టర్‌కు వినతి పత్రం అందించిన

**-టియుడబ్ల్యూజె (ఐజెయు) జర్నలిస్ట్ నాయకులు**
**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జాతియ రహదారి కింద ఇళ్ల స్థలాలు పోయిన జర్నలిస్ట్ లతో పాటు అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వినతిపత్రం సమర్పించారు. మండల కేంద్రంలోని సింగారెడ్డి పాలెం పాఠశాల వార్షికోత్సవానికి హాజరైన కలెక్టర్ కు జర్నలిస్టులు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మీడియా రంగంలో ఏండ్ల తరబడి పనిచేస్తున్న జర్నలిస్టులు అద్దె ఇండ్లలో ఇబ్బందులు పడుతున్నారని.. ప్రజా సేవలో నిమగ్నమవుతున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు నేలకొండపల్లిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంఘం నాయ



కులు పెంటమల్ల కోటయ్య, పోలంపల్లి నాగేశ్వర రావు, అత_లూరు హనుమంతరావు,ఎస్ నరసింహారావు మల్లెల ఉపేందర్,గొలుసు ఆంజనేయులు,చిర్రా ముక్కంటి,సంజయ్, తుమ్మా ఉపేందర్ పాల్గొన్నారు.

# అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

**– ఎస్సి,ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్య వేదిక**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
భారత రాజ్యాంగ నిర్మాత ,మొదటి న్యాయశాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను అవహేళన చేస్తూ అవమానించిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుండి ప్రధాని మోడీ బర్తరఫ్ చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా చైర్మన్ షేక్. నజీమా , జిల్లా కన్వీనర్ బానోతు బద్రు నాయక్ , వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు భూక్యా ఉపేంద్ర బాయి , భూక్యా జ్యోతి , జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి లు ఒకే ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరును అగౌరవంగా అంబేద్కర్ , అంబేద్కర్, అంబేద్కర్ అని హేళనతో ఉచ్చరిస్తూ , ఇలా ఉచ్చరించడం కొందరికి ఫ్యాషన్ అయిందని పేర్కొనడం గమనార్హం మని , ఇది భారత జాతికి అవమానంగా అభివర్ణించారు. భారతీయ జనతా పార్టీకి , ప్రధానమంత్రి మోడీకి దేశం పట్ల, రాజ్యాంగం పట్ల గౌరవం, ప్రేమ ఉంటే గనుక వెంటనే మంత్రివర్గం నుండి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# మిస్సెస్ ఇండియా పోటీలలో రన్నర్‌గా విఎం బంజర్ మహిళ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



వియ్యం బంజర్ గ్రామానికి చెందిన మహిళ మిస్సెస్ ఇండియా పోటీలలో సెకండ్ రన్నర్‌గా నిలిచారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర గ్రామానికి చెందిన రిటైర్డ్ సిఐ జన్నారెడ్డి నరసింహారెడ్డి కుమార్తె రజిని రెడ్డి హైదరాబాదులో నివాసం ఉంటూ అందాల సుందరి పోటీలకి అవకాశం పొందారు. గురువారం రాజస్థాన్ లో జీ టీవీ స్టూడియోలో జరిగిన అందాల పోటీలలో ఆమె పాల్గొన్నారు.దేశ మొత్తంలో 140 మంది మిస్సెస్ ఇండియా పోటీలలో పాల్గొనగా మిస్సెస్ రజిని రెడ్డి సెకండ్ రన్నప్పుగా నిలిచారు. మిస్ ఇండియా చేతులతో క్రౌన్ కిరీటం ధరించారు. మారుమూల గ్రామంలో జన్మించి మిస్సెస్ ఇండియా పోటీలకి అర్హత సాధించి రెండవ రన్నర్ప్ గా విజయం సాధించి క్రౌన్ కిరీటాన్ని ధరించిన రజినీ రెడ్డికి పలువురు అభినందనలు తెలియజేశారు.

# ప్రమాదల నుంచి ప్రజల ప్రాణలను రక్షించండి... సిపిఐ....



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నిత్యం కొత్త బస్టాండ్ వద్ద జరుగుతున్న ప్రమాదలను అరికట్టాలని అనేక మంది అధికారుల నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోతున్నారని వెంటనే కొత్త బస్టాండ్ వద్ద నుండి బ్రిడ్జ్ వరకు సిగ్నల్స్ ని ఏర్పాటు చేయాలనీ కానిస్టేబుల్స్ ని పెట్టాలని ట్రాఫిక్ ని నియంత్రించాలని స్పీడ్ బ్రేక్ లను నిర్మించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం అన్నారు. ఈరోజు కొత్త బస్టాండ్ నుండి బ్రిడ్జ్ వరకు సందర్శించరని నిన్న జరిగిన ప్రమాదం నిత్యం జరిగే ప్రమాదలను దృష్టిలో పెట్టుకొని బస్టాండ్ ప్రక్కన అనుకోనిఉన్న సిపిఐ కార్యాలయం నిత్యం ప్రజలు రాకపోకలు వుంటాయని నూతనంగా షాపింగ్ మాల్స్ షోరూం లు కూడా బైపాస్ రోడ్డుకి వచ్చినాయి అని ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని సలాం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, నూనె శేశిధర్, జ్వల నర్సింహారావు,sk చానా, భూక్యా రవీందర్, ఎండీ రెహమాన్, v. రమణ, తదితరులు పాల్గున్నారు.

## స్వామి రమేష్ తండ్రి మరణం పట్ల ఖమ్మం ఎంపీ సంతాపం



ఖమ్మం (సూర్య బ్యూరో): నగరంలోని ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ తండ్రి స్వామి గురునాథం శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందగా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి తీవ్ర సంతాపం తెలిపారు. హైదరాబాదులో ఉన్న ఎంపీ ఈ వార్త తెలుసుకొని.. వారి కుటుంబ సభ్యులందరికీ.. శుక్రవారం ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. స్వామి గురునాథం ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

## సింగరేణి ప్రభావిత ప్రజాల సమస్యలను పరిష్కరించండి

### – కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసిన మట్టా దయానంద్ విజయ్ కుమార్



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: ఖమ్మం కలెక్టరేట్ లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకొని కిష్టారం గ్రామ ప్రజలతో సింగరేణి సమస్యలను మరియు కొత్తూరు గ్రామ రైతుల సమస్యలను కలెక్టర్ వివరించారు, ఇట్టి సమస్యలను తెలుసుకున్న కలెక్టర్ త్వరలోనే పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు .

## ఏరియాలో సింగరేణి ఉద్యోగస్తుల పిల్లలతో వెల్ బేబీ షో పోటీలు



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియాలో సింగరేణి దినోత్సవ వేడుకలు–2024 సందర్భంగా కొత్తగూడెం ఏరియాలోని పనిచేస్తున్న ఉద్యోగస్తుల పిల్లలతో వెల్ బేబీ షో పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కొత్తగూడెం ఏరియా డిజిఎం (పర్సనల్) ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ బంధాలపై అవగాహన కల్పించాలన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు ఏది మంచిదో, ఏది చెడు తెలియజేయాలని అలాగే క్రమ శిక్షణతో, మంచి ఆరోగ్యపు అలవాట్ల చిన్నతనం నుండే నేర్పించాలన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఈనెల 23తేదీన ప్రగతి వనంలో జరుగు సింగరేణి దినోత్సవ వేడుకలలో బహుమతుల ప్రధానం జరుగునని, ఈ వేడుకలకు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం పరుశురాములు, సీనియర్ పిఓ ఎం. మురళి, సేవ కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్, సేవ సెక్రటరీలు అనిత, సేవ సభ్యులు,పోటీలలో పాల్గొన్న చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సూర్య కథనంతో దిద్దుబాటు చర్యలు ప్రారంభించిన రియల్ వ్యాపారులు

### –ప్లాట్లు చేసిన భూమిని దున్నించారు... రైతు వ్యవసాయం చేస్తున్నట్లు నమ్మించే ప్రయత్నం.

### –చెరువులో వేసిన నరికిన కొబ్బరి చెట్లను కాల్చివేశారు

### –ఎలాంటి ఆనవాళ్లు దొరక్కుండా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు




కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ ఏజెన్సీలో రియల్ దందా పై సూర్య పత్రికలో కథనం రావడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు తాము చేసిన తప్పులను కప్పు పుచ్చుకునే విధంగా సరిదిద్దే ప్రయత్నాలు శుక్రవారం మొదలుపెట్టారు. వెలుగు దినపత్రికలో శుక్రవారం వచ్చిన ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి రియల్ వ్యాపారం అనే కథనానికి భయపడిన రియల్ వ్యాపారులు కొండాయిగూడెం సర్వే నెంబర్ 5 లో తాము ప్లాట్లు చేసిన వ్యవసాయ భూమిని శుక్రవారం ట్రాక్టర్ తో కలియ దున్నిం చారు. చాకరాయి కుంట చెరువులో వేసిన కొబ్బరి చెట్ల వ్యర్థాలను కాల్చివేశారు.ఆ వ్యవసాయ భూమి లో రైతు వ్యవసాయం చేసుకుంటున్నట్లు నమ్మితే ప్రయ త్నాలు మొదలుపెట్టారు. ఎలాంటి ఆనవాళ్లు దొరకకుండా వ్యవస్థలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న కనీసం రెవెన్యూ, ఫారెస్ట్, ఇరిగేషన్ శాఖల అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడపోవటం స్పందించకపోవడం తో వారి అలసత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారులతో వారికి ఉన్న పేవి కిక్ బంధాన్ని తెలియజేస్తుంది. ఏజెన్సీలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించడంపై తాను జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ లకు ఫిర్యాదు చేస్తానని ఎల్ హెచ్ పి ఎస్ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ నరేష్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల అధికారులు రియల్ వ్యాపారులకు సహకరిస్తున్న తీరును ఉన్నత అధికారులకు తెలియజేస్తానని తెలిపారు.

## అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలి...

### –అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి

### –జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్




ఖమ్మం (సూర్య బ్యూరో): అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అన్నారు. 2024–25 వార్షిక ఋణ ప్రణాళికలో సెప్టెంబర్ 2024 వరకు 2722.66 కోట్లు స్వల్పకాలిక పంట ఋణాలుగా అందచేయడం జరిగిందని, వ్యవసాయ టర్మ్ ఋణాలుగా వ్యవసాయ రంగానికి 1239.55 కోట్లు బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ ఋణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని, రైతులు పంట ఋణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్ర స్థాయిలో శ్రద్ధ కనబరచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సూక్ష్మ ఋణాల క్రింద సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలకు గాను 1216.65 కోట్లు ఇవ్వడం జరిగిందని, విద్యా ఋణాలుగా 17.53 కోట్లు, గృహ ఋణాలుగా 57.09 కోట్లు అందించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రాధాన్యతా రంగాలకు మొత్తంగా 5928.38 కోట్లు అందించడం జరిగిందని తెలిపారు. అప్రధాన్యత రంగాలకు 2265 కోట్లు అందించినట్లు, మొత్తంగా జిల్లాలో 8193.38 కోట్లు సెప్టెంబర్, 2024 మాసము వరకు బ్యాంకుల ద్వారా అందించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సకాలంలో ఋణాలు అందచేసి లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించాలని సూచించారు. జిల్లాలో 764 మహిళా సంఘాలకు 2024–25 సంవత్సరానికి రూ. 11074.30 లక్షల బ్యాంక్ లింకేజీ ఋణాలు ఇప్పటి వరకు అందించామన్నారు. అర్హత ఉన్న సంఘాలకు ఋణాలు వెంటనే అందించాలని, రెన్యువల్ లో ప్రాసెసింగ్ ఫీజు లేకుండా చూడాలని తెలిపారు. పి.ఎం.ఇ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. ఋణాలు లబ్ధిదారులకు సకాలంలో అందించాలని ఆయన సూచించారు. పాడి, మత్స్య పరిశ్రమలకు సంబంధించి లబ్ధిదారులకు కిసాన్ క్రెడిట్ ఋణాలు సకాలంలో ఇవ్వాలని తెలిపారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని, దీనికి బ్యాంకులు ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఆర్బీఐ ఎల్డిఓ సాయి తేజ రెడ్డి, నాబార్డ్ డిపిఎం సుజిత్ కుమార్, యుబిఐ డిజిఎం హనుమంత రెడ్డి, ఎస్బిఐ సిఎం వెంకటేశ్వర రావు, ఎపిజివిబి సిఎం శ్రీహరి, డిసిసిబి సిఇఓ ఎన్ వి. ఆదిత్య, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ..జిల్లాలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన



ఖమ్మం (సూర్య బ్యూరో): ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో శనివారం పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి బయలుదేరి ఉదయం 9 గంటలకు కల్లూరు చేరుకుంటారు. అక్కడ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ పథకం మోడల్ ( నమూనా ) గృహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత జిల్లాలో పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరవుతారు. ఈ మేరకు ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి శుక్రవారం రాత్రి ఓ ప్రకటన వెలువడింది.

# చట్ట ప్రకారం పిల్లలను దత్తత తీసుకోవాలి.....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరం**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
అనాథ పిల్లలను తల్లిదండ్రులు చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ ఆధీనంలో ఉన్న ఇద్దరు పిల్లల దత్తత ప్రక్రియను కలెక్టరేట్ లో చేపట్టి, దరఖాస్తు చేసిన అమెరికా, ఖమ్మం కు చెందిన దంపతులకు పిల్లలను అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు న్యాయబద్ధమైన బిడ్డగా మారతారని, దత్తత పిల్లలకి ప్రభుత్వం ద్వారా చట్ట భద్రత కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పిల్లలకి దత్తత ప్రక్రియ ద్వారా తల్లిదండ్రులుకి అందించడం వలన వారికి బంగారు భవిష్యత్తు లభిస్తుందని ఆయన తెలిపారు. పిల్లలను దత్తత తీసుకుంటున్న తల్లి దండ్రులతో వారి వృత్తి, కుటుంబ నేపథ్యం మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరమని, చట్ట విరుద్ధంగా పిల్లలను దత్తత ఇచ్చిన, తీసుకున్న వారికి 3 సంవత్సరాల కారాగార శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని కలెక్టర్ అన్నారు. ఏ ప్రయోజనాల కోసం అయినా ఒక బాలుడు/బాలికను అమ్మటం కానీ, కొనటం కానీ జరిగితే వారికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, దానితో పాటు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని తెలిపారు. దత్తత పట్ల ఆసక్తి గల వారు https://cara.wcd.gov.in/ నందు రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి, డి.సి.పి.ఓ. విష్ణు చందన, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధితో స్వయం ఉపాధి పొందాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-కరుణగిరి బైపాస్ రోడ్ లోని కారుణ్య కమ్యూనిటీ సెంటర్ లో నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**















**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నైపుణ్యాభివృద్ధితో స్వంత బలం మీద ఉపాధి పొందడమే కాక పది మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ముంపు ప్రాంత పర్ణులకు స్వయం ఉపాధికి ఆర్సిఎం బిషప్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో కరుణగిరి బైపాస్ రోడ్ లోని కారుణ్య కమ్యూనిటీ సెంటర్లో ఏర్పాటుచేసిన నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరదలతో ఎన్నో బాధలు పడి, ధైర్యంగా నిలదొక్కుకున్నా మన్నారు. నైపుణ్య కార్యక్రమం ద్వారా జీవన రీతిని, పద్ధతిని మార్చు కోనుటకు అవగాహన కలుగుతుందన్నారు. మహిళలు కుట్టుమిషన్, హెూమ్ నర్సింగ్, ఇస్తరాకులు, కప్స్, క్యాండిల్స్, అగరవత్తుల తయారీ, బ్యూటీషియన్ తదితరాల్లో నైపుణ్యం పొంది, స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలన్నారు. మనం అభివృద్ధి చెందినప్పుడే కుటుంబాలు, సమాజం, గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అందరూ బాగుంటే, నేనూ బాగుంటాను అనే భావన రావాలన్నారు. కోర్సును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.నైపుణ్య కోర్సు పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు, అవుట్ సోర్సింగ్ నియామకాల్లో ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఈ సందర్భంగా నైపుణ్య అభివృద్ధి కార్యక్రమానికి వచ్చిన మహిళలను సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వరదల్లో ఇండ్లు కొట్టుకుపోవడం, తీవ్ర నష్టం వాటిల్లడం జరిగిందని, ఇండ్ల నిర్మాణానికి మహిళలు కోరగా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతున్నట్లు, మొదటి విడతగా స్థలాలు ఉన్న వారికి పథక లబ్ధి చేకూర్చనున్నట్లు, దశల వారిగా అర్హులందరికి ఇండ్లు మంజూరులు జరగనున్నట్లు తెలిపారు. కాలనీల్లో రోడ్లు, మౌళిక సదుపాయాల కల్పన కు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. అనంతరం రాజీవ్ గృహకల్ప సమీపంలో ఉన్న మదర్ థెరిస్సా ఓల్డ్ ఏజ్ హెూమ్ ను కలెక్టర్ సందర్శించారు. ఆశ్రమంలో అనాథలకు అందుతున్న సేవలను పరిశీలించారు. వరదల వల్ల దెబ్బతిన్న భవనాలు పరిశీలించారు. నీరు సాఫీగా వెళ్లిపోయేలా కార్యాచరణ చేయాలన్నారు. నష్టానికి ప్రభుత్వం నుండి సహకారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ఫాదర్ తప్పేట శౌరీ వికార జర్నల్, ఫాదర్ మాధ్యు వరప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిధులను పారదర్శకంగా వినియోగించాలి....

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**-పబ్లిక్ రీడింగ్ రూమ్ బిల్లులు చెల్లింపునకు అదనపు నిధుల కేటాయింపుకు ప్రతిపాదనలు**

**-గ్రంథాలయ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గ్రంథాల సంస్థ వద్ద అందుబాటులో ఉన్న నిధులను పారదర్శకంగా వినియోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గ్రంథా లయ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 17 గ్రామ పంచాయతీలలోని పబ్లిక్ రీడింగ్ రూమ్ లకు 14 లక్షల 9 వేల 275 రూపాయలు చెల్లించాల్సి ఉండగా గతంలో బడ్జెట్ లాప్స్ కావడం జరిగిందని, ప్రస్తుతం 2024-25 సంవత్సరంలో పబ్లిక్ రీడింగ్ రూమ్స్ పద్దుపై అందుబాటులో ఉన్న 10 లక్షల రూపాయలను చెల్లించాలని అదనపు కలెక్టర్ సూచించారు. పబ్లిక్ రీడింగ్ రూమ్స్ కు చెల్లించాల్సిన మిగిలిన 4 లక్షల 9 వేల 275 రూపాయలను గ్రంథాలయ సంస్థ రీడింగ్ రూమ్స్ నిర్వహణ పద్దు క్రింద కేటాయించాల్సిందిగా కోరుతూ సంచాలకులు పౌర గ్రంథాలయ శాఖకు ప్రతిపాదనలు పంపాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు తెలిపారు. జిల్లాలో ఉన్న గ్రంథాలయాల మరమ్మత్తు కోసం 83 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి 50 లక్షలు ఖర్చు చేయుటకు అనుమతి ఇవ్వడం జరిగిందని, మిగిలిన 33 లక్షల ఖర్చు చేసేందుకు తదుపరి జరిగే సర్వసభ్య సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి గ్రంథాలయ సెస్ ను ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, వయోజన విద్య ఉపసంచాలకులు జయశంకర్, గ్రంథాలయ కార్యదర్శి వి. అర్జున్, గ్రంథాలయ సిబ్బంది జె. భాస్కర్, వి. అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్.పి.సి. లో సిఈఓ ఉద్యోగానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలి ....

**-ఎఫ్.పి.సి. చైర్మన్ గోవింద కవిత**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తిరుమలాయపాలెం మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ (ఎఫ్.పి.సి)లో ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సిఈఓ)గా తాత్కాలిక పద్ధతిన పనిచేయుటకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎఫ్.పి.సి. చైర్మన్ గోవింద కవిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుర్తింపు పొందిన విద్యా సంస్థల నుండి అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్, అగ్రికల్చర్ మార్కెటింగ్, అగ్రికల్చర్ బిజినెస్ మేనేజ్మెంట్, అగ్రికల్చర్ డిప్లొమా, తత్సమాన అర్హత కలిగి కంప్యూటర్ పరిజ్ఞానం, ఒక సంవత్సరం వ్యవసాయ సంబంధిత పనిపై అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలనీ, ఎఫ్.పి.సీలో షేర్ కలిగిన మహిళా వాటాదారులు, ఎస్.హెచ్.జి. సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులు ఈ నెల 27 లోగా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులను పరిశీలించి అనంతరం దరఖాస్తు దారులకు మౌఖిక పరీక్ష నిర్వహించి ఎంపిక చేయనున్నట్లు గోవింద కవిత ఆ ప్రకటనలో పేర్కొన్నారు.